Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
19-3-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 119

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### ప్రక్షాళన జరిగితేనే

## వైసీపీకి లైఫ్..!

**జగన్ చుట్టూ కోటరీ ఉందని ఎప్పటి నుంచో వస్తున్న విమర్శ.**

**అట్టర్ ప్లాప్ నిర్ణయం. జగన్‌కు ఆ సలహా ఎవరు ఇచ్చారో..**

**నేతల నోటి దురుసు... పార్టీకి చాలా నష్టం కలిగించిందని లోకల్ టాక్**

**స్వలాభం కోసం చుట్టూ చేరిన వాళ్లు ఎవరు..?**

**అంతులేని ప్రజాదరణ పొందిన పార్టీ**

**ఇప్పుడు వైసీపీ పార్టీ పరిస్థితి ఏంటి..?**

**తుక్కు ఏరకపోతే పార్టీ నిలబడటం కష్టమే..!**




వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... 2019 ఎన్నికల్లో ఒక ప్రభంజనం. 151 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో అడుగుపెట్టిన పార్టీ. 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు షాకిస్తూ... టీడీపీని తుక్కుతుక్కుగా ఓడించిన పార్టీ. అంతులేని ప్రజాదరణ పొందిన పార్టీ. ఆ ప్రజాదరణను చూసి... 30ఏళ్లు అధికారం శాశ్వతం అనుకున్నారు.

**క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో**

కానీ ఏమైంది... ఐదేళ్లు తిరిగేసరికి వైసీపీని ప్రజలు కోలుకోలేని దెబ్బకొట్టారు. ఎమ్మెల్యే స్థానాలు 151 నుంచి 11కి పడిపోయాయి. కనీసం ప్రతిపక్ష హోదాకు సరిపడా స్థానాలు కూడా సాధించలేకపోయారు. దీంతో వార్ వన్ సైడ్ అన్నట్టు కూటమి గద్దెనెక్కింది. ఇప్పుడు వైసీపీ పరిస్థితి ఏంటి..? ఇప్పటికైనా... పార్టీలోని లోటుపాట్లను వైఎస్ జగన్ గమనిస్తున్నారా...? దారుణ ఓటమికి అసలు కారణాలను పసిగట్టారా...? పార్టీపై ఫోకస్ పెట్టి లోపాలను సరిదిద్దుకోకపోతే... వైసీపీకి మనుగడ కష్టమనేది విశ్లేషకుల మాట. అధికారంలోకి వచ్చాం కదా అని ఇష్టమొచ్చిన నిర్ణయాలు తీసుకోకూడదు.

- మిగతా 2వ పేజీలో



## 2029లో టీడీపీ అధికారంలో ఉండటం కష్టమేనా..?

**ఆ సెంటిమెంట్ ప్రకారం చూస్తే...**

**చంద్రబాబు 2029 ఎన్నికల్లో... అధికారంలోకి రావడం..!**

**చంద్రబాబు సీఎంగా కొనసాగుతారా..?**

**చరిత్ర ఏం చెప్తోంది..?**

చంద్రబాబు... ప్రస్తుతం ఏపీ ముఖ్యమంత్రి. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. ఆయనకు 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది. నాలుగో సారి సీఎంగా సేవలు అందిస్తున్నారు. విజన్ - 2047 అంటున్నారు. మరి అప్పటి వరకు టీడీపీ అధికారంలో ఉంటుందా..? చంద్రబాబు సీఎంగా కొనసాగుతారా..? ప్రజలు ఆశీర్వదిస్తే ఏదైనా జరగొచ్చు. కానీ... చరిత్ర మాత్రం చంద్రబాబు... వరుసగా రెండు సార్లు అధికారం చేపట్టిన దాఖలు లేవంటోంది. ఆ లెక్కేంటో ఒకసారి చూద్దాం.



క్రైమ్ మిర్రర్, అమరావతి బ్యూరో : 1995 సెప్టెంబర్ 1వ తేదీన.. తన మామ ఎన్టీఆర్‌పై తిరుబాటు చేసి ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నారు చంద్రబాబు. దాదాపు 150 మంది ఎమ్మెల్యేలు, 11 మంది మంత్రుల అండతో... తొలిసారి సీఎం అయ్యారు. ఆ తర్వాత 1999లో ఎన్నికలు వచ్చాయి. అప్పుడు 180 సీట్లు సాధించి అధికారం చేపట్టారు. చంద్రబాబు అధికారంలో ఉండి.. వరుసగా రెండో దఫా ముఖ్యమంత్రి కావడంతో అదొక్కసారే. రెండు సార్లు వరుసగా అధికారం చేపట్టిన చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ..... 2004, 2009లో జరిగిన రెండు ఎన్నికల్లోనూ ఓడిపోయింది. అప్పుడు కాంగ్రెస్ నుంచి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత వైఎస్ఆర్ మరణం.. రాష్ట్ర విభజన జరిగిపోయాయి. రాజధాని లేకుండా విడిపోయిన రాష్ట్రానికి .. అనుభవం ఉన్న చంద్రబాబు అయితేనే న్యాయం చేస్తాడని నమ్మిన ఏపీ ప్రజలు.. ఆయనకు అధికారం కట్టబెట్టారు. 2011లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి.. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు తొలి ముఖ్యమంత్రి అయ్యారు చంద్రబాబు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో ఓటమిపాలై ప్రతిపక్షంలో కూర్చున్నారు.

- మిగతా 2వ పేజీలో

## కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

**హైడ్రా పేరుతో వసూళ్ల దందా**

**పేదల ప్రతాపాలు.. పెద్దలతో**



2లో

## కుంభమేళా విజయవంతం సరే..

**తొక్కిసలాట మృతులకు కనీసం నివాళి ఏదీ**

**ప్రధాని మోడీపై విపక్షనేత రాహుల్ విసుర్లు**





2లో

### ఎస్సీ వర్గీకరణ బిల్లుకు

## శాసనసభ ఆమోదం

**ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ**

**దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే**

**ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

- మిగతా 2వ పేజీలో

### ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక

## పారిపోతున్న కాంగ్రెస్

**భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు**

**సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే**

**ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య**

**చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుందని విమర్శించారు.



2లో

## ఎట్టకేలకు భూమికి చేరిన సునీత..



దాదాపు ఎనిమిది నెలల అనంతరం అంతరిక్షం నుంచి భూమికి చేరిన సునీతా విలియమ్స్, బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక సురక్షితంగా భూమిని చేరింది.

# ప్రక్షాళన జరిగితేనే వైసీపీకి లైఫ్..!

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయాలు తెలుసుకుని.. దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం గెలుపు... వైసీపీ చేజేతులా చేసుకున్నదే. కనీసం ఇప్పుడైనా చేసిన పొరపాట్లను సరిచేసుకోవాలి. సంక్షేమం ఓకే.. కానీ అభివృద్ధిని పక్కనపెట్టడం సరికాదు. రాష్ట్రాభివృద్ధిని పట్టించుకోకుండా... ప్రజలకు డబ్బులు పంచారన్న విమర్శ వైసీపీపై లేకపోలేదు. ఇక... రాజధాని విషయంలోనూ వ్యతిరేకత మూటగట్టుకుంది. అమరావతిని పక్కన పెట్టి మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు జగన్. దాని వల్ల.. అమరావతిలో నిర్మాణాలు ఆగిపోయాయి. మూడు రాజధానుల అంశంలో చిక్కులు ఉండటంతో ఆ దిశగా అడుగు ముందుకుపడలేదు. దీంతో.. పదేళ్లు అయినా ఏపీకి అసలు రాజధానే లేకుండా పోయింది. ఈ అంశం కూడా ప్రజలను బాగా ఆలోచింప చేసింది. పాలనలో పొరపాట్లు అటుంచితే.. పార్టీలో పరిస్థితి ఏంటి...? జగన్ చుట్టూ కోటరీ ఉందని ఎప్పటి నుంచో వస్తున్న విమర్శ. ఇటీవల ఈ తరహా ఆరోపణలు ఎక్కువయ్యాయి. కోటరీ చెప్పిన మాటలు నమ్మి... నమ్ముకున్న నేతలను కూడా జగన్ పక్కనపెట్టేశారట. అంతేకాదు ఎన్నికల ముందు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల మార్పు.. ఒక అట్టర్ ఫ్లాప్ నిర్ణయం. జగన్‌కు ఆ సలహా ఎవరు ఇచ్చారో.. ఆయన ఎలా తీసుకున్నారో గానీ... అది ఎంత పెద్ద పొరపాటో... ఫలితాల్లో తేటతెల్లమైంది. కనీసం ఇప్పుడైనా... పార్టీపై జగన్ ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఉంది. ముందు కోటరీ దాటి బయటకు రావాలి. జనాదరణ ఉన్న నేతలు ఎవరు...? భజనపరులు ఎవరు..? అన్నది పసిగట్టాలి. మనవాళ్లు ఎవరు..? స్వలాభం కోసం చుట్టూ చేరిన వాళ్లు ఎవరు..? అన్నది జగన్ పసిగట్టాలి. 2019 ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసిన జిల్లాల్లో... ఎందుకు ఓటమి చవిచూడాల్సి వచ్చిందో... జగన్ ఆరా తీయాలి. ఏ నాయకుడి తీరు వల్ల పార్టీకి నష్టం కలుగుతుందో తెలుసుకుని.. వారిని పక్కనపెట్టాలి. పార్టీలోని తుక్కు మొత్తం ఏరేయాలి. నెల్లూరులో ఎమ్మెల్యే అనీల్‌కుమార్ యాదవ్ నోటి దురుసు... పార్టీకి చాలా నష్టం కలిగించిందని లోకల్ టాక్. అలాగే.. దువ్వాడ శ్రీనివాస్.. కుటుంబాన్ని వదిలి.. మరో మహిళతో



ఉంటున్నారు. ఇలాంటి వారి వల్ల పార్టీకి చెడ్డపేరు వస్తుంది. వీరిని ఇప్పటికే జగన్ పక్కనపెట్టినట్టు సమాచారం. వీరిద్దరే కాదు.. ఇలాంటి వారు చాలా మంది వైసీపీలో ఉన్నారు. వారు ఎవరనేది తెలుసుకుని.. పక్కనపెట్టారు. కొత్త నాయకులను ప్రోత్సహించి బరిలోకి దింపాలి. అలా అయితేనే పార్టీకి భవిష్యత్తు... మరోసారి అధికారం చేపట్టే అవకాశం ఉంటాయన్నది విశ్లేషకుల వాదన.

# 2029లో టీడీపీ అధికారంలో ఉండటం కష్టమేనా..?

(మొదటి పేజీ తరువాయి)

2019 ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కట్టి విజయం సాధించాయి. మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు. ఇలా చరిత్ర చూసుకుంటే... చంద్రబాబు ముఖ్యమంత్రిగా వరుసగా రెండోసారి అధికారం చేపట్టిన దాఖలాలు ఒక్కసారి తప్ప.. ఇంకెప్పుడు జరగలేదు. ఆ సెంటిమెంట్ ప్రకారం చూస్తే... చంద్రబాబు 2029 ఎన్నికల్లో అధికారంలోకి రావడం కష్టమే అంటున్నారు విశ్లేషకులు. 2004, 2019లో ఓడిపోవడానికి కారణం తానే అని సీఎం చంద్రబాబు అసెంబ్లీలోనే చెప్పారు. పాలనలో బిజీగా బిజీగా పార్టీని పట్టించుకోలేదని చెప్తున్నారు. ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయానని అన్నారు. పార్టీని, ప్రజలను సమన్వయం చేయలేకపోయానని ఒప్పుకున్నారు. మరి ఇప్పుడు తప్పు తెలుసుకున్నారా...? గతంలో జరిగిన తప్పులు రిపీట్ కాకుండా చూసుకుంటున్నారా..? అధికారంలో ఉన్నా కూడా పార్టీకి సమయం కేటాయించాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు ఇప్పుడు ఆ పని చేస్తున్నారా..? ఏమో.. అధికారంలోకి వచ్చి ఇంకా ఏడాది కూడా కాలేదు. ఫ్యూచర్‌లో ఏం జరుగుతుందో చూద్దాం.

# కుంభమేళా విజయవంతం సరే..

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవీస్తామన్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు- ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్ అంటే ఏమిటనేది ఈ మహాకుంభమేళ ద్వారా మరోసారి ప్రపంచానికి నిరూపితమైందన్నారు. జనవరి 29వ తేదీన మౌని అమావాస్య. ఈ నేపథ్యంలో కోట్లాది మంది ప్రజలు పుణ్య స్నానమాచ రించేందుకు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు భక్తులు మరణించగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం మహాకుంభమేళలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగింది. ఆయా ఘటనల్లో మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించ లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.

# ఎట్టకేలకు భూమికి చేరిన సునీత..

అనంతరం వారిని హ్యూస్టన్ తరలించారు. ఎందుకంటే.. ఎట్టకేలకు భూమికి చేరిన సునీత.. ఆమెను ఇప్పుడు ఎలా ఉన్నారంటే.. దాదాపు తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బ్యారీ బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన వ్యోమ నౌక ఎట్టకేలకు భూమికి చేరుకొంది. భారత కాలమానం ప్రకారం.. మార్చి 19వ తేదీ తెల్లవారుజామున 3.27గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ఇది దిగింది. అప్పటికే అక్కడకు చేరుకున్న సహాయ బృందాలు క్రూ డ్రాగన్‌ను వెలికితీశాయి. ల్యాండింగ్ అనంతరం వీరిద్దరిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు. అక్కడ వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే వారికి ఈ వైద్య పరీక్షలు ఎందుకంటే.. అంతరిక్షంలో గురుత్వాకర్షణ లేకపోవడం వల్ల కండరాల ద్రవ్యరాశి, ఎముకల సాంద్రత రెండూ తగిపోతాయి. అంతరిక్షంలో ఎముకలకు బరువు ఉండదు. అవి భూమిపై అనుభవించే అదే ఒత్తిళ్లకు లోబడవు కాబట్టి వాటి సాంద్రత తగ్గుతుంది. దీని వల్ల ఎముకలు పెళుసుగా మారి, విరిగిపోయే ప్రమాదం ఉందని వైద్యులు స్పష్టం చేశారు. అలాగే గురుత్వాకర్షణ శక్తి లేకుంటే కండరాలు వేగంగా బలహీనపడతాయి. ఎముకలు భూమిపై కంటే చాలా వేగంగా కాల్షియం వంటి ఖనిజాలను కోల్పోతాయి. దీని ఫలితంగా ఎముకల సాంద్రత, కండరాల బలం తగ్గిపోతాయి. భూమికి తిరిగి వచ్చినప్పుడు ఇవి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయని వైద్యులు ఇప్పటికే వెల్లడించారు. వ్యోమగాములు 6 నెలల కంటే ఎక్కువకాలం అంతరిక్షంలో ఉంటే, వాళ్లు భూమికి తిరిగి వచ్చినప్పుడు బోన్ ఫ్రాక్చర్ రిస్క్‌ను ఎదుర్కుంటారు. అలాగే వాళ్ల ఎముకల సాంద్రత తగ్గడం వల్ల వెన్నునొప్పి తదితర సమస్యలు ఎదురు కావచ్చునని వైద్యులు పేర్కొన్నారు. దీంతో ఎముకల సాంద్రతను పెంచడం కోసం వాళ్లకు 3 నెలల పాటు సప్లిమెంట్స్ ఇవ్వనున్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్య్రం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఎకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిపార్సుతో పాటు- ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-ందని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలుకాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు.

# ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్

దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్‌ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్‌ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్‌ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్‌ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న “యాసంగి పంటలు ఎండిపోతున్నాయి” .



## నాకు ఎవరి సలహాలు అవసరం లేదు

### నేను సీనియర్‌ని.. నాకు ఎలా మాట్లాడాలో తెలుసు : దానం నాగేందర్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తాను సీనియర్ ఎమ్మెల్యేని, తనకి ఏం మాట్లాడాలో తెలుసని అన్నారు. ఏం మాట్లాడాలో తనకి ఎవరు చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అనేక సందర్భాల్లో క్యాంపు ఆఫీస్‌కు స్థలం కావాలని విజ్ఞప్తి చేశానని.. తన విజ్ఞప్తి పక్కన పెట్టి వేరే వేరే ఆఫీస్‌కు శంకుస్థాపన చేశారని అన్నారు. అందుకే శిలాఫలకం కూలగొట్టిన్నట్లు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కాలనీలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. దీనిపై జీహెచ్ఎంసీ అధికారులు కానీ పోలీస్ అధికారులు కానీ పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియాకు భయపడి వెంటనే రెస్పాండ్ అయ్యే అధికారులు ఎమ్మెల్యే ఫిర్యాదుకు స్పందించటం లేదని సభలో ఎమ్మెల్యే పేర్కొన్నారు. 'నాకు సంబంధించి.. నా క్యాంప్ ఆఫీసు గురించి గత పదిహేను నెలల నుంచి విజ్ఞప్తి చేస్తున్నాను. మేము అడిగిన క్యాంప్ ఆఫీసు గురించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వద్ద సమాచారం లేదని తెలిపారు. ఇది ఆశ్చర్యకరమే. మా నియోజకవర్గం రోడ్ నెంబర్ 10లో ఈద్గా గ్రౌండ్ ఉందని.. ఆ గ్రౌండ్ ఒక సబ్‌స్టేషన్ గురించి ల్యాండ్ అలాట్‌మెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రంజాన్ నడుస్తోంది. ఈద్గా గ్రౌండ్‌లో నాకు క్యాంప్ ఆఫీసుకు స్థలం ఇవ్వమంటే ఐడెంటిఫై చేయలేకపోయారు. సబ్ స్టేషన్‌కు నా ప్రమేయం లేకుండానే శంకుస్థాపన చేశారన్నారు. నా రెగ్యులర్ స్టైల్‌లో శిలాఫలకాన్ని పలగొట్టాను' అని అన్నారు. 'నేను మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాన చేసి ఈడబ్ల్యూఎస్ కాలనీ కట్టించానని, కానీ ఆ కాలనీలో ఓ వ్యక్తి.. కొందరికి డబ్బులు ఇచ్చి అక్కడి ఇళ్లను లాక్కున్నాడన్నారు. దాదాపు ఆరు ఫ్లోర్లతో ఇళ్లు కట్టాడని.. ఈ విషయంపై జోనల్ కమిషన్‌కు ఫిర్యాదు చేశాను. ఎమ్మార్వో,

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు అన్యాయం

## నాటి నుంచి నేటి వరకు మారని కాంగ్రెస్ తీరు

### బీసీ బిల్లుపై కాంగ్రెస్ పార్టీని ఎండగంటిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసిందే కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదన్నారు.. వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారని తెలిపారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారని తెలిపారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదని ప్రశ్నించారు ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు..? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్‌ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు..? నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు..? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు..? ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిప్రాయం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది.మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23 శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15 శాతం మాత్రమే సంపద ఉంది ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది అని కవిత అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారన్నారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారన్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండడం ఆందోళనకరమని అన్నారు. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుందని కవిత అన్నారు.

## బెట్టింగ్ ఇన్‌ఫ్లూయెన్సర్లపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం : డీసీపీ విజయ్‌కుమార్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలు, యూట్యూబ్ ఇన్‌ఫ్యూయెన్సర్లపై బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడంతో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. విష్ణుప్రియ, సుప్రీత, ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజతో సహా మొత్తం 11 మందిపై క్రిమినల్ కేసులు పెట్టారు. కాగా, దీనిపై వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. "బెట్టింగ్ యాప్స్‌పై ఓ సిటిజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. మ్మొత్తం 11 మంది ఇన్‌ఫ్యూ యెన్సర్లపై క్రిమినల్ కేసులు పెట్టాం. నిందితుల సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నాం. ఏఏ యాప్స్ ప్రమోట్ చేశారు, ఎలాంటి వీడియోలు పెట్టారనే అంశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ముందుగా ఆధారాలను సేకరించి అనంతరం వారిపై తదుపరి చర్యలు తీసుకుంటాం. వీరంతా బెట్టింగ్ యాప్స్ ద్వారా అధికంగా డబ్బులు సంపాదించవచ్చంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపుతున్నారు. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ఎవరూ ప్రమోట్ చేయవద్దు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ విలువలు లేకుండా గలీజ్ వీడియోలు చేస్తున్నాడు. తన వీడియోల కోసం చిన్నపిల్లలనూ వాడుకుంటున్నాడు. ఇమ్రాన్ లాంటి వ్యక్తులపై నిఘా పెం చాం. ఎవరైనా యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి అమాయకుల జీవితాలతో ఆడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. బీజేపీ ఎంపీ డీకే అరుణ నివాసంలో చోరీ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నాం. దొంగ డిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించాం. అతన్ని ప్రస్తుతం విచారిస్తున్నాం. నిందితుడు డిల్లీలో 30కి పైగా ఇళ్లల్లో చోరికి పాల్పడ్డాడు. హైదారాబాద్‌లో ఇది మొదటి చోరీ ప్రయత్నం. డీకే అరుణ ఇల్లు అని తెలియకుండా దొంగతనానికి వెళ్లాడు. పెద్ద ఇల్లు కాబట్టి ఎక్కువ నగదు దొరుకుతుందని భావించి చోరికి యత్నించాడని" చెప్పారు.

## హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ్ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు. ఈ మేరకు పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధించారు. కాగా, ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడే వారికి ఈ తీర్పు ఓ చెంపపెట్టు లాంటిదని పలువురు చర్చించుకుంటున్నారు. మరోవైపు జస్టిస్ నగేశ్ ఇచ్చిన తీర్పు ఇప్పుడు సంచలనంగా మారింది.

## మంత్రి పదవి రేసులో నేను ఉన్నా : ఎమ్మెల్యే బాలు నాయక్



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): మంత్రి పదవిపై దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ నోరు విప్పారు. తాను కూడా మంత్రి పదవికి పోటీలో ఉన్నానని బాలు నాయక్ పేర్కొన్నారు. అసెంబ్లీ లాబీలో బాలు నాయక్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఇప్పటి వరకు తమ సామాజిక వర్గానికి చోటు లభించలేదని తెలిపారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా కేబినెట్‌లో మా వాళ్లు లేరు అనే అసంతృప్తితో తమ సామాజికవర్గం వారు ఉన్నారన్నారు. కేసీఆర్ హయంలో మా సామాజిక వర్గానికి కేబినెట్‌లో స్థానం లభించిందని అన్నారు. తమ సామాజిక వర్గానికి కేసీఆర్ ఎక్కడా అన్యాయం చేయలేదు.. అయినా కాంగ్రెస్ పార్టీకి లంబాడీలు ఓట్లు వేశారు అని బాలు నాయక్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటి వరకు లంబాడీలకు మంత్రి పదవి దక్కలేదన్నారు. అధిష్టానం, సీఎం రేవంత్ మంత్రి పదవి విషయంలో సానుకూలంగా ఉన్నారని,మా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. నేను కూడా పోటీలో ఉన్నా. నాకు డిప్యూటీ స్పీకర్, మావాళ్లకు ఇంకో ఏదో పదవి ఇస్తే కాదు.. కేబినెట్‌లో బెర్త్ కావాలని డిమాండ్ ఉంది. మైదాన ప్రాంతాలకు చెందిన ఏ గిరిజన నాయకుడికి కూడా మంత్రి పదవి దక్కలేదు అని బాలు నాయక్ తెలిపారు.

## ఫోర్త్ సిటీ కాదు..ఫోర్ బ్రదర్స్ సిటీ

### శంభీపూర్ వ్యాఖ్యలపై మండిపడ్డ శ్రీధర్ బాబు



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): బిఆర్ఎస్ ఎంఎల్‌సి శంబిపూర్ రాజు, మంత్రి శ్రీధర్ బాబు మధ్య మాటల యుద్ధం నెలకొంది. శాసన మండలిలో ఎంఎల్‌సి శంబిపూర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కడుతోంది ఫోర్త్ సిటీ కాదు అని, ఫోర్ బ్రదర్స్ సిటీ– అని శంభీపూర్ రాజు అనడంతో శ్రీధర్ బాబు ఊగిపోయారు. సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని బాబు హితువు పలికారు. శాసన సభలో ఇంతకంటే దారుణంగా మాట్లాడుతున్నారని శంబిపూర్ వివరణ ఇచ్చారు. వేరే సభ విషయాలు ఈ సభలో అనవసరమని ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అనడంతో ఈ అంశం సద్దుమణిగింది.

## యాదగిరిగుట్టకు ధర్మకర్తల మండలి

### 18మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు

### అసెంబ్లీలో మంత్రి కొండా సురేఖ వెల్లడి



హైదరాబాద్,మార్చి18(ఆర్ఎన్ఎ): యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు– చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. 18 మంది సభ్యులతో వైటీ–డీ బోర్డు ఉంటుందని చెప్పారు. బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీత భత్యాలు ఉండవన్నారు. వైటీడీ బోర్డు కూడా విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చున్నారు. దీనికి ఆ స్వేచ్ఛ ఉంటుందన్నారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద విద్యా సంస్థలను స్థాపించవచ్చని కూడా అన్నారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారానే జరుగుతుంది. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారు. గతంలో యాదగిరిగుట్టలో భక్తులకు సరైన వసతులు లేవు. ఈ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి వసతులు కల్పించింది. ఇంకా మెరుగు పరిచేందుకే యాదగిరిగుట్ట పాలక మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సమర్థమైన పాలక మండలిని నియమించి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాదాయశాఖ పరిధిలోకి

## ట్రిపుల్ ఆర్‌తో హైదరాబాద్‌కు మహర్దశ

### రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్ మెంట్ చేసి కేంద్రానికి పంపుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ గురించి కేంద్రమంత్రి గడ్కరీతో పలుమార్లు చర్చలు జరిపామని అన్నారు. ఆర్ఆర్ఆర్ పూర్తయితే హైదరాబాద్ రూపురేఖలు మారిపోతాయని చెప్పారు. వాళ్ల మాదిరిగా తమకు రోడ్లు అమ్ముకునే అలవాటు లేదని బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. భూసేకరణకు సంబంధించి సహకరించాలని కోరుతున్నానని వెల్లడించారు. భూములకు మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులు చేస్తామన్నారు. అధికారులపై దాడులు చేయించి అభివృద్ధిని అడ్డుకోవద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికే కేంద్రమంత్రి గడ్కరీని పలుమార్లు కలిసి చర్చించామని, మరో రెండు నెలల్లో అనుమతులు వస్తాయని అన్నారు. మూడు,నాలుగేళ్లలో దీనిని పూర్తి చేస్తామని అన్నారు.

## తాగునీటి సరఫరాలో సంక్షోభం లేదు

### శాసనమండలిలో మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ప్రస్తుతం తాగునీటి సరఫరాలో ఎలాంటి సంక్షోభం లేదని మంత్రి సీతక్క తెలిపారు. నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడితే ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేశామని స్పష్టం చేశారు. మంగళవారం శాసన మండలిలో ఆమె మాట్లాడారు. భూగర్భ జలవనరులను కూడా సిద్ధంగా ఉంచామని, నీటి సరఫరాను అనునిత్యం పరిశీలిస్తున్నా మని, నీటి సమస్యలపై ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ కూడా ఏర్పాటు– చేశామని వివరించారు. వేసవిలో నిరంతరం తాగునీటి కోసం రిజర్వాయర్ల నుంచి నీటిని సరఫరా చేస్తామని, నీటి సరఫరా అవసరాలకు 2024 జనవరి నుంచి ఇప్పటివరకు రూ.298 కోట్లు– మంజూరు చేశామన్నారు. 34 భారీ తాగునీటి సరఫరా పథకాల కోసం రూ.745 కోట్లు– కేటాయించామని, గ్రామాల్లో నీటి అవసరాల కోసం రూ.175 కోట్లతో ప్రతిపాదనలు పంపామని సీతక్క ప్రకటించారు.

## మేడిగడ్డపై డ్రోన్ ఎగరవేత కేసు

### కెటిఆర్ పిటిషన్‌పై విచారణ..తీర్పు రిజర్వ్


హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు.మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిఫై చేసిందని కేటీఆర్ తరఫు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్ష్యల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీ–ఆర్ న్యాయవాది చెప్పారు. సాక్షియులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారం

### హబీబ్‌నగర్ కానిస్టేబుల్ కిరణ్ గౌడ్‌పై కేసు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): నిజ జీవితంలో ఓ కానిస్టేబుల్ బెట్టింగ్ యాప్స్ కారణంగా ఇబ్బందుల్లో పడ్డాడు. ఇప్పుడు ఉద్యోగం కూడా పోయే పరిస్థితి వచ్చింది. హబీబ్‌నగర్ పీఎస్‌లో పనిచేస్తున్న కిరణ్ గౌడ్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అది కూడా యూనిఫామ్ వేసుకుని మరీ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేశాడు. అంతటితో ఆగకుండా టెలిగ్రామ్ ఛానల్‌లో బెట్టింగ్ యాప్స్ టిప్స్ కూడా చెప్పటం మొదలెట్టాడు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలిసింది. కిరణ్ గౌడ్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.తెలంగాణ పోలీసు శాఖ బెట్టింగ్ యాప్స్‌పై ఉక్కుపాదం మోపుతోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన సోషల్ మీడియా ఇన్స్‌ఫ్యూఎన్సర్లపై కేసులు నమోదు చేస్తోంది. తాజాగా 11 మంది ఫేమస్ సెలెబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. హర్షసాయి, యాంకర్ శ్యామల, విష్ణుప్రియ, సుప్రీత,హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజలపై పోలీసు కేసు నమోదైంది. వీరందరిపై ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో తెలియరావాల్సి ఉంది. బెట్టింగ్ యాప్స్ విషయంలో సజ్జనార్ చాలా సీరియస్‌గా ఉన్నారు. ట్విటర్ ద్వారా అందరి గుట్టు– బయటపెడుతూ ఉన్నారు. కొద్ది రోజుల క్రితం హర్షసాయికి సంబంధించిన ఓ వీడియోను తన అకౌంట్లో పెట్టారు. హర్షసాయిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

ఎడిటోరియల్



# ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ర్యాలీ

## పోలీసుల మోహరింపుపై ఆగ్రహం

ఉస్మానియా యూనివర్సిటీలో అన్ని రకాల ఆందోళనలను నిషేధిస్తూ అధికారులు సర్క్యులర్ విడుదల చేసిన నేపథ్యంలో ఓయూలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతోంది. క్యాంపస్ మొత్తం ఖాకీల అడ్డాగా మారిపోయింది. పరిపాలన భవనం గేటు వద్ద పదుల సంఖ్యలో పోలీసులు, మరోవైపు పదుల సంఖ్యలో ఓయూ సెక్యూరిటీ- సిబ్బందిని మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మెయిన్ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం లా కళాశాల ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఓయూ వీసీ, ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులు అడ్డుకోగా విద్యార్థులు ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య తీవ్ర తోపులాట చోటు-చేసుకుంది. అక్కడ ఉన్న విద్యార్థి నాయకులను అందర్నీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని అంబర్‌పేట,నల్లకుంట పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. వర్సిటీలో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే పని ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. ఉస్మానియా ఉద్యమ స్ఫూర్తి ముఖ్యమంత్రి కి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా కక్షపూరిత రాజకీయ పాలన మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఓయూ విద్యార్థులను వాడుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఉస్మానియా విద్యార్థులతో బస్సు యాత్ర చేయించింది అప్పుడే మర్చిపోయారా అని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టు-కొని నిర్బంధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి-కై-నా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల రాజ్యాంగ హక్కులను అణిచివేసేందుకు నియంతృత్వ మార్గాలను ఎంచుకున్న ఓయూ వైస్ ఛాన్సలర్ చర్యలను తీవ్రంగా ఖండించారు. వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ తీరు నియంతృత్వ పోకడలతో ఉన్నదని మండిపడ్డారు. యూనివర్సిటీ-లలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు.

దేశంలో, రాష్ట్రంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో అన్యాయం జరిగితే ఓయూ విద్యార్థులు స్పందిస్తారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం మొదలు అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని గుర్తు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీ చేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఓయూ అభివృద్ధికి, ఓయుకు నిధులు కోసం ఓయూ విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు ఉద్యమించడం సాధారణమేనని చెప్పారు. కానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాత్రం విద్యార్థుల సంక్షేమం గాలికొదిలి, యూనివర్సిటీ-అస్తిత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులపై చెత్త నిర్ణయాలు రుద్దాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వర్సిటీ-లో అకడమిక్ వాతావరణ కాపాడటం అంటే విద్యార్థులకు అవసరమైన టీ-చర్ పోస్టుల భర్తీ గురించి మాట్లాడటమని అభిప్రాయపడ్డారు. కానీ అధికారులకు విద్యాసదుపాయాలు, వసతులు మెరుగు పరచడం అనే కనీస అవగాహన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు నెలల వీసీ పాలనలో ఆయన విద్యార్థులతో, విద్యార్థి సంఘాల నాయకులతో ఒక్క సమస్య మీద కూడా చర్చించలేదని గుర్తు చేశారు. దివ్యాంగ విద్యార్థులు తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తే, వారిని అమానుషంగా అరెస్టు చేయించి, కేసులు నమోదు చేశారని వాపోయారు. ఓయూ వైస్ ఛాన్స్లర్ అంటే విద్యార్థులు, ప్రొఫెసర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు అందుబాటులో ఉండాలి అనే సోయి మరిచి, తానొక కార్పొరేట్ కంపెనీ సీఈవోగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఓయూ అభివృద్ధికి బడ్జెట్ లో నిధులు కేటాయించి, విశ్వ విద్యాలయాల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు కోరుతుంటే దానికి విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వైస్ ఛాన్స్లర్ల ద్వారా ఇటు-వంటి అణిచివేత చర్యలకు దిగుతుందా అనే సందేహాలు విద్యార్థులలో కలుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలు ఈ అంశంపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ విధానమైతే ఓయూ విద్యార్థులు ఆగ్రహానికి గురి కావల్సి ఉంటుందని హెచ్చరించారు.

# దక్షిణాది తురుపుముక్క పవన్ కళ్యాణ్ !

జనసేనాని,ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిఠాపురం వేదికగా పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగం పరిశీలిస్తే..ఆయనలో పరిణతి చెందిన రాజకీయ నాయకుడిని చూడవచ్చు. దేశం పట్ల, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిని చూడవచ్చు. అలాగే దక్షిణాదిలో ఇక నాయకులకు కొరత లేదన్న విషయమూ గమనించవచ్చు. ఎంతో హుందాగా, ఉన్నది ఉన్నట్లుగా.. ముక్కుసూటిగా ఆయన తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, వెంకయ్య నాయుడు, విద్యాసాగర్ రావు లాంటి నేతల తరవాత అంతకన్నా బలమైన నాయకుడు ఆయనలో కనిపించాడు. తెలుగుదేశం నుంచి రామ్మోహన్ నాయుడు మంచి వక్తగా పేరు పొందారు. పార్లమెంటులో కూడా చురుకైనా పాత్ర పోషిస్తున్నారు. ఆయన కూడా దక్షిణాది నుంచి మంచి నేతగా ఎదిగే లక్షణాలను పుణికి పుచ్చు కున్నారు. అయితే పవన్ కళ్యాణ్ ఓ రకంగా దక్షిణాదికి తురుపుముక్కగా చెప్పుకోవచ్చు. పవన్ మాట్లాడినప్పుడల్లా ప్రకాశ్ రాజ్ లాంటి వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు. సనాతన ధర్మం గురించి మాట్లాడినా విమర్శించన ఘనుడు హిందీభాష పట్ల జరుగుతున్న రగడ, సనాతన ధర్మాన్ని కించపరుస్తున్న తీరును కూడా ఆయన గట్టిగానే ఎదుర్కొన్నారు. పివి నరసింహారావు తరవాత దక్షిణాదిలో పలువురు నేతలు వెలుగులోకి వచ్చారు. ప్రముఖంగా వెంకయ్యనాయుడు, జైపాల్ రెడ్డి ఉన్నారు. వీరి తరవాత ఇప్పుడు నాయకులు లేకుండా పోయారు. భాషపై స్పష్టమైన ఆధిక్యం ఉండాలి. అలాగే తాను చేయగలనన్న రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తారనడం లో ఎలాంటి సందేహం లేదు. అలాగే ఆయన మాటమీద నిలబడతారని కూడా చెప్పవచ్చు. డిప్యూటి సిఎంగా ఇప్పటికే ఆయన చేపట్టిన పనులు ప్రజల్లో విశ్వాసం నింపాయి. సమస్యలపై పట్టుదలతో ముందుకు సాగుతున్న తీరు కూడా ప్రజల్లో ఆదరణను పెంచాయి. రుద్రవీణ వాయిస్తా.. అగ్నిధారలు కురిపిస్తాం.. అనే



ప్రకాశ్ రాజ్. తాజాగా కూడా దక్షిణాన హిందీ గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన దానికి విపరీత వ్యాఖ్యాలను చేశారు. ఇదంతా పక్కన పెడితే దక్షిణాదిలో గట్టిగా నిలబడే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఉంటారని చెప్పడంలో సందేహం లేదు. దేశం గురించి, సమస్యల గురించి బాగా అవగాహనతో ఉన్న నేత పవన్ కళ్యాణ్ అనడంలో సందేహం లేదు. ఆయన చేసిన ప్రసంగం, సమస్యలు, దేశం పట్ల ఉన్న అవగాహన ఇవన్నీ కూడా పరిణతి చెందిన నేతగా నిలబెట్టాయనడంలో సందేహం లేదు. జనసేన 11 ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని,..ఎన్నో కష్నష్టాలను ఓర్చుకుని..వేధింపులను తట్టుకుని...అరాచక పార్టీని అధికారం నుంచి దింపడమే కాదు...11 సీట్లకే పరిమితం చేశామని జనసేనాని తన పోరాట పటిమను, పడ్డ కష్టాలను వివరించారు. నిజానికి ఎపిలో జగన్ రాజ్యంలో విపక్ష నేతలను కట్టి పడేయడం లక్ష్యంగా పాలన సాగించారు. అసెంబ్లీ గేటును కూడా తాకనివ్వమని చెప్పిన వారిని అధికారానికి దూరం చేశామని పవన్ అందుకే అన్నారు. ఆయనలో ఉన్న కసి, పట్టుదలను ఈ సందర్భంగా మనం గమనించవచ్చు. ఎంతపట్టుదల, నమ్మకం, సమస్యల పట్ల అవగాహన, ప్రజల పట్ల విశ్వాసం ఉంటే తప్ప రాజకీయనేతగా నిలబడలేరు. ఎన్టీఆర్ తొలినాళ్లలో రాజకీయాల్లోకి వచ్చిన సందర్భంగా మాట్లాడిన తీరును బేరీజు వేసుకుంటే ఇప్పుడు..పవన్ కళ్యాణ్ తీరు అలాగే ఉంది. ఆయనకు దేశం పట్ల ఉన్న అంకితభావం కనిపిస్తోంది.

ధైర్యం ఉండాలి. ఇవి పవన్‌లో చూస్తున్నాం. ఎన్నికల్లో ఓడినా అడుగు ముందుకే వేశామని, ఎన్నికల్లో విజయం సాధించామని పవన్ కళ్యాణ్ అనడంలో ఓ ధైర్యం కనిపించింది. 'మనం నిలబడ్డాం.. పార్టీని నిలబెట్టాం. నాలుగు దశాబ్దాల టీడీపీని నిలబెట్టాం. 2019లో మనం ఓడిపోయినప్పుడు మీసాలు మెలేశారు.. జబ్బలు చరిచారు. మన ఆడపడుచుల్ని అవమానించారు. ప్రజల్ని ఇబ్బంది పెట్టారు. ఇదేం న్యాయం అని వీర మహిళలు అడిగితే కేసులు పెట్టి జైళ్లలో వేశారు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిని కూడా జైల్లో పెట్టారు. నన్ను అణచివేసేందుకు అనేక కుట్రలు చేశారు. అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని ఛాలెంజ్ చేశారు. 21 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో, ఇద్దరు ఎంపీలతో పార్లమెంట్‌లో అడుగు పెట్టాం. దేశమంతా మన వైపు చూసేలా 100 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం అంటూ ఆయన ఉద్వేగపూరితంగా చేసిన ప్రసంగం నిజంగానే ధీరోదాత్త నాయకుడి పాత్రను ఆవిష్కరించారు. భయం లేదు కాబట్టే ఇంత దూరం వచ్చా. గుండె ధైర్యమే కవచం' అని పవన్ చేసిన ప్రసంగ పాఠం ఆయనలో లోలోతుగా ఉన్నా పరిణతి చెందిన నాయకుడిని చూడవచ్చు. 'జనసేన జన్మస్థలం తెలంగాణ.. కర్మస్థానం ఆంధ్రప్రదేశ్. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్యుల కవిత్వంతో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించడమే గాకుండా దేశం కోసం నిలబడ తామని ప్రకటించిన తీరును చూశాక తప్పకుండా పవన్ దక్షిణ్భాది మాటలు నిజం చేశాం. బహు భాషలే భారతదేశానికి మంచిదని ప్రకటించారు. తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలకు ఒకే సిద్ధాంతం ఉండాలని హిందీవ్యతిరేక తీరును గట్టిగానే తూర్పార బట్టారు. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ సాధించిందంటే.. అందుకు ఏడు సిద్దాంతాలే కారణం. ఎంతో ఆలోచించి ఏడు సిద్ధాంతాలు పెట్టాం. సినిమాల్లోనూ దేశ భక్తి ఉండాలని తపించేవాడిని. సమాజంపై అవగాహన లేకుండానే పార్టీ పెట్టేస్తామా? సమాజంలో మార్పు కోసం వచ్చా.. ఓట్ల కోసం కాదు. భిన్నమైన వ్యక్తుల్లో ఏకత్వం చూడగలగడమే నా ఐడియాలజీ అని భావోద్వేగంతో చేసిన ప్రసంగం ఇప్పుడు రాకీయాల్లో మార్పుకు శ్రీకారం అవుతుందనడంలో సందేహం లేదు. రాజకీయాల్లో సైద్ధాంతిక విధానాన్నే ఎంచుకున్నా. ఎంత పోరాటం చేస్తే ఇక్కడికి వచ్చాం.. అర్థం చేసుకోవాలి. బలమైన దేశం కావాలంటే.. బలమైన ప్రజలు ఉండాలి. దేశం కోసం బలంగా నిలబడే యువత ఉంటేనే దేశం మారుతుంది. భవిష్యత్తును నిర్మించే యువ నాయకత్వం రావాలి. భవిష్యత్తుకు దిశా నిర్దేశర చేయాల్సిన సమయం. సనాతన ధర్మం నా రక్తంలోనే ఉంది.. నిరూపించుకోవాల్సిన అవసరం లేదని ఇలా చెబుతూ పోతుంటే...ఆయన ధృడసంకల్పాన్ని చూడవచ్చు. ఎవరెన్ని విమర్శలు చేసినా, రాజకీయంగా విభేదించినా పవన్ కళ్యాణ్ దక్షిణ భాతర దేశంలో మరో అద్భుతమైన నేతగా నిలబడతారనడంలో సందేహం లేదు.

# ఎడాపెడా విద్యుత్ కోతలు..

## ఆందోళనలో అన్నదాతలు

కామారెడ్డి, మార్చి17(ఆర్ఎన్ఎ): చిన్నపాటి మరమత్తులకే గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకొస్తున్నప్పటికీ జిల్లాలో మాత్రం విద్యుత్‌శాఖ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే వాదన అన్నదాతల నుంచి వినిపిస్తుంది. ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుందనే భరోసాతో ఈ యాసంగి లో జిల్లాలో 2 లక్షల ఎకరాల వరకు రైతులు పంటలను సాగు చేశారు. విద్యుత్ కోతలను విధిస్తుండ డంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయరంగానికే కాకుండా గృహ అవసరా లకుసైతం నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు,గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ జిల్లా విద్యుత్‌శాఖ మాత్రం ఆ స్థాయి విద్యుత్‌ను సరఫరా చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో విచ్చలవిడి గా అప్రకటిత కరెంట్ కోతలను సంబంధిత శాఖధికారులు విధిస్తూ అన్ని వర్గాల ప్రజల ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వ్యవ సాయరంగానికి సైతం విద్యుత్ కోతలు తప్ప డం లేదని రైతులు మండిపడుతున్నారు. వి ద్యుత్‌శాఖలో అధికారులు, సిబ్బంది మధ్య స మన్వయలోపం, మరమతుల్లో టెక్నికల్ అవ గాహన లేకపోవడమే కారణమని ఆ శాఖలో ని కొందరు చెప్పుకురావడం గమనార్హం. ఏ కంగా అధికారుల, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంల్లోనూ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వస్తున్న సంబంధిత శాఖధికా రుల్లో మాత్రం చలనం లేదంటు మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడుతున్నప్పటికీ ఆ శాఖ అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. జిల్లాలో రోజువారీగా విద్యుత్ వినియోగం ప్రస్తుతం గరిష్టంగా 5న్నర మిలియన్ల యూనిట్లుగా ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వినియోగం పెరుగు తుందని, విద్యుత్ వినియోగం పెరగడంతో సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ అధికంగా పడటంతో మరమతులు అవుతున్నాయి. ఇదే కారణంగా భావిస్తూ విద్యుత్‌శాఖ అ ధికారులు మరమతుల పేరిట సంబంధిత ఏరియానే కాకుండా ఆ ప్రాంతం మొత్తం ఇష్టానుసరంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

# మరో వారం రోజుల్లో ఐపిఎల్

క్రికెట్‌లో మరో మజా గేమ్ ప్రారంభం కాబోతుంది. ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీని టీమిండియా కైవసం చేసుకోవడంతో క్రికెట్ అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ఈ క్రమంలో ఐపిఎల్‌కు తెరలేవనుంది. అభిమానులు ఎంతో అతృతతో ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపిఎల్ సీజన్ 2025కి మార్చి 22న ప్రారంభం కానుంది. మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్ తో మెగా టోర్నీకి తెరపడుతుంది. ఈసారి కూడా పది జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్‌రాయల్ ఛాలెంజర్స్ జట్ల మధ్య మార్చి 23న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే మ్యాచ్‌తో టోర్నమెంట్ ప్రారంభమవుతోంది. ఈ సారి అన్ని జట్లు ట్రోఫీపై కన్నేశాయి. కిందటిసారి రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఎలాగైనా ఛాంపియన్‌గా నిలవాలనే పట్టుదలతో ఉంది. కోల్‌కతా కూడా టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో పోరుకు సిద్ధమైంది. ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. రహానె సారథిగా రావడంతో జట్టు ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు జట్టులో కొదవలేదు. ఇలా బరిలో ఉన్న పది జట్లలో కూడా ప్రతిభావంతులైన క్రికెటర్లు ఉండడంతో మెగా టోర్నమెంట్ ఆసక్తికరంగా సాగడం ఖాయం. ఇక ఆరంభం నుంచి టోర్నమెంట్‌లో ఆడుతున్నా ఒక్కసారి కూడా ట్రోఫీని సాధించడంలో విఫలమవుతూ వస్తున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ఈసారి ఆ లోటును తీర్చుకోవాలని భావిస్తున్నాయి. మూడు జట్లు కూడా కొత్త కెప్టెన్ల సారథ్యంలో బరిలోకి దిగుతున్నాయి. ఢిల్లీ అక్షర్ పటేల్‌ను కెప్టెన్‌గా నియమించుకుంది. పంజాబ్ కింగ్స్ శ్రేయస్ అయ్యర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. ఇక బెంగళూరు సారథిగా రజత్ పటిదార్ ఎంపికయ్యారు. కొత్త కెప్టెన్ల సారథ్యంలో ట్రోఫీని గెలుచుకోవాలని ఈ మూడు జట్లు తహతహలాడు తున్నాయి. ఇక ప్రస్తుత ఛాంపియన్ కోల్‌కతా కూడా కొత్త సారథిని ఎంపిక చేసింది. ఈసారి అజింక్య రహానె కోల్‌కతా టీమ్ కెప్టెన్సీ బాధ్యతలను చేపట్టనున్నాడు. కిందటి సీజన్‌లో సారథిగా ఉన్న శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటేన్ చేసుకునేందుకు ఆసక్తి చూపించలేదు. దీంతో అతను వేలం పాటలో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఎంపికయ్యాడు. పంజాబ్ టీమ్ భారీ మొత్తాన్ని వెచ్చించి శ్రేయస్‌ను సొంతం చేసుకుంది. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ కూడా భారీ ఆశలతో కనిపిస్తోంది. మెగా వేలం పాటలో రిషబ్ పంత్ భారీ మొత్తాన్ని వెచ్చించి సొంతం చేసుకుంది. అనుకున్నట్టే రిషబ్‌కే సారథ్య బాధ్యతలను అప్పగించింది. అతని కెప్టెన్సీలో లక్నో తన అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. గుజరాత్ టైటాన్స్ కూడా భారీ ఆశలతో పోరుకు సిద్ధమైంది. ఈసారి కూడా శుభ్‌మన్ గిల్ జట్టుకు సారథ్యం




వహిస్తున్నాడు. రషీద్ ఖాన్, ÷-లగెన్ ఫిలిప్స్, రాహుల్ తెవాటియా, జోస్ బట్లర్ వంటి టి20 స్పెషలిస్ట్‌లు జట్టులో ఉన్నారు. మాజీ ఛాంపియన్‌లు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లు కూడా మెరుగైన ప్రదర్శన ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. ఈసారి ట్రోఫీని సాధించాలనే పట్టుదలతో రెండు జట్లు కనిపిస్తున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా టైటిల్‌పై కన్నేసింది. కమిన్స్ సారథ్యంలోని హైదరాబాద్ రెండు విభాగాల్లోనూ సమతూకంగా కనిపిస్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, కమిందు మెండిస్‌లతో హైదరాబాద్ బలంగా ఉంది.







# ఆర్థిక వ్యూహాలతో సమాజ పురోభివృద్ధి

### గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** "అర్థశాస్త్రం కేవలం ఒక శాస్త్రం మాత్రమే కాకుండా, అది మన జీవితానికి ముడిపడిన విధానం," అని గుల్బర్గా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ వాసుదేవ్ సెడెం పేర్కొన్నారు. సమాజ పురోభివృద్ధికి ఆర్థిక వ్యూహాలు కీలకమని ఆయన నొక్కి చెప్పారు. మిర్యాలగూడ పట్టణంలోని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, ఆర్థిక విధానాల ప్రభావం, విభిన్న ఆర్థిక సూత్రాలు, సవాళ్లపై లోతైన చర్చలు జరిగాయి."నేటి పోటీ ప్రపంచంలో కేవలం సాంప్రదాయ విద్య మాత్రమే కాకుండా, ఆర్థిక దృష్టితో సమాజాన్ని ముందుకు నడిపించాలి. ఈ సదస్సు ద్వారా ఆర్థిక వ్యూహాలపై కొత్త దారులను అన్వేషించగలిగాం," అని ప్రొఫెసర్ వాసుదేవ్ అన్నారు. సమర్థవంతమైన ఆర్థిక విధానాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అనేకమంది పరిశోధకులు, విద్యార్థులు తమ అధ్యయనాలను పత్ర సమర్పణల ద్వారా వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఆర్థిక వ్యూహాలపై ప్రాముఖ్యత పెరుగుతుండడం, వ్యూహాత్మక ఆర్థిక విధానాలు సమాజంపై చూపే ప్రభావం గురించి విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ భీమార్జునారెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఆర్థిక నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయి. సమాజం అభివృద్ధి చెందాలంటే ఆర్థిక వ్యూహాలు తప్పనిసరి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆర్థిక పరిశోధనలో మునిగితేలే అవకాశం పొందారు," అని అన్నారు. ఈ రెండు రోజుల సదస్సుకు మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భోజన సదుపాయం అందించగా, సెమినార్ కిట్‌లను రాపోలు భాస్కర్ అందించారు. సెమినార్ సమన్వయకర్త డా. నరేష్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిలర్లు,అధ్యాపకులు, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నాగులకుంటను సుందరశోభితవనంగా తీర్చిదిద్దాలి: గోశిక కరుణాకర్

చౌటుప్పల్, మార్చి 18, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని నాగుల కుంటను సుందరశోభితవనంగా తీర్చిదిద్దాలని మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ అన్నారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని నాగుల కుంటను సందర్శించి నాగుల కుంట సుందరీకరణ గా చేసి కుంట చుట్టు ఉన్న ముళ్ళకంప చెట్లను తొలగించి కుంటలోకి మురికినీరు రాకుండా కాలువల ద్వారా మళ్లించి వర్షపు నీటితో నింపి, చుట్టూ పచ్చని చెట్లతో కుంట చుట్టు ఉదయాన్నే ప్రజలు వాకింగ్ చేసుకునే విధంగా సీసీ రోడ్డు వేయాలని అన్నారు. పోరుబాట కార్యక్రమంలో భాగంగా 4, 5, 6, 14,15, 16వార్డులను, అదేవిధంగా తంగడపల్లి గ్రామంలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాలలో, మున్సిపాలిటీలోని పలు కాలనీలలో మురుగు నీరు రోడ్ల పైన ప్రవహిస్తుందని అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించేంతవరకు సిపిఎం పోరుబాట కార్యక్రమమును నిర్వహిస్తుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మున్సిపల్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, భావండ్లపల్లి స్వామి, బొడ్డు అంజిరెడ్డి, ఎండి రేష్మ, బొడ్డు రాజు, తూర్పునూరు మల్లేశం, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం బాధకరం

### మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ నాయకులు బొడ్డు శ్రీధర్



గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం బాధకరమని మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ నాయకులు బొడ్డు శ్రీధర్ అన్నారు. తెలుగు మాట్లాడేవారికి రాష్ట్రముండాలని కోరుకున్న వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగు వారి అంతగా శ్రమించిన పొట్టి శ్రీరాములు పేరును తెలుగు యూనివర్సిటీకి తొలగించడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందన్నారు. ఈ నిర్ణయం ఆర్యవైశ్యులను అవమానించే విధంగా ఉందని, ఈ నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి కాదని, పేరు మార్చామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణకు సంబంధం లేని ఎంతో మంది వ్యక్తుల పేర్లు కూడా మార్చే దైర్యం చేయగలరా అని ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు వైశ్య కులానికి చెందిన వ్యక్తి కాబట్టి వైశ్యులు స్పందించరనే ఆలోచనతోని ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నట్లుగా కనపడుతుందని ఆరోపించారు. సురవరం ప్రతాపరెడ్డి గొప్ప వ్యక్తేనని, తాము కాదనడం లేదని, ఇక్కడ పొట్టి శ్రీరాములు పేరు తీసేసి సురవరం ప్రతాప్ రెడ్డి పేర్లు పెట్టడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. అవసరమైతే సురవరం ప్రతాపరెడ్డి పేరుని మరో యూనివర్సిటీకి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## అత్యుత్తమ మార్కులతో పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాలి : ఎంఇఓ బాలునాయక్

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: విద్యార్థులు ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సలహాలతో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉన్నత లక్ష్యంతో చదవాలని అందరూ మంచి మార్కులతో పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావూరి బాలునాయక్ కోరారు. మిర్యాలగూడ మండలం యాద్గారుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, 10 జీపీఏ వచ్చే విధంగా చదవాలని కోరారు. క్రమశిక్షణ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, ఉమామహేశ్వర్, సైదయ్య, శేఖర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, రాము, వెంకటరత్నం, విజయ, పుష్ప పాల్గొన్నారు.



# టీటీడీ తరహాలో యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ వైటీడిఏ ను యాదగిరిగుట్ట దేవస్థానం వైజిడి గా మార్చాలి..



### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్, మార్చి 18(క్రైమ్ మిర్రర్): తరతరాలుగా వాడుక భాషలో ఈ ప్రాంతాన్ని యాదగిరిగుట్ట అనే పిలుస్తారు. మా చిన్నప్పుడు ఎడ్ల బండ్ల మీద యాదగిరిగుట్ట కు వెళ్లే వాళ్ళం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి మీరు అధికారంలోకి వచ్చారు కాబట్టి యాదాద్రి టెంపుల్ కట్టారు అప్పుడు మేము అధికారంలోకి వచ్చినా కూడా టెంపుల్ కట్టే వాళ్ళం. మీ సొంత డబ్బులతో యాదాద్రి టెంపుల్ కట్టలేదు ప్రజాధనంతోనే కట్టారు. కట్టడం గొప్ప విషయం కాకపోతే మీరు కట్టినవి కొన్ని కూలిపోయాయి ఇది దేవుడిది కాబట్టి కూలిపోలేదు. ఏది ఏమైనా గుడి కట్టడాన్ని అభినందిస్తున్నాం దీంట్లో రాజకీయం ఏమీ లేదు.. మేము మంచి పనులు చేస్తున్నప్పుడు మీరు కూడా అభినందించండి. ఇన్ని వేల కోట్లు పెట్టి గుడి కట్టారు.. కానీ ప్రారంభోత్సవం మాత్రం కేవలం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి చేశారు. అప్పుడు నేను మునుగోడు ఎమ్మెల్యేగా ఉన్నా కూడా కనీసం నన్ను పిలవలేదు. ఆనాటి మీ పరిపాలన రాజుల పరిపాలన రాచరిక పరిపాలన ఆ మాట మీరు ఒప్పుకోవాలి. ప్రారంభోత్సవం ఎంతో గొప్పగా దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక గురువులను పిలిచి, ప్రధానమంత్రి ని పిలిచి గొప్పగా చేస్తారని అనుకున్నాం..చిన్న జీయర్ స్వామితో భేదాభిప్రాయాలు వచ్చి పక్కన పెట్టారు ఆయనను పిలవలేదు ఎంతోమంది త్యాగాల పునాదుల మీద ఆలయ నిర్మాణం జరిగింది. ఈ నిర్మాణం వల్ల ఎందరో చిరు వ్యాపారులు నిర్వాసితులయ్యారు ఇది అందరూ ఒప్పుకోవాల్సిందే.. భవిష్యత్తులో లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేయాలి.



## మల్లూరు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నిజాంసాగర్ క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం మల్లూరు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని,సంక్షేమ అభివృద్ధి పథకాలు అన్ని గ్రామాల్లో అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా పూర్తి చేయాలని గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బుడిమి శ్రీనివాస్,శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు

### పాల్గొన్న విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్






గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : విద్యార్థులు చిన్నప్పటి నుంచే బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ అన్నారు. పీఎం శ్రీ పథకంలో భాగంగా మంగళవారం శివరాంపల్లి పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. 60 ఏళ్ళ పాఠశాల చరిత్రలో వార్షికోత్సవం జరుపుకోవడం ఇదే మోదటి సారి కావడంతో విద్యార్థులు ఆటపాటలతో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శంకర్ రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ అలవర్చుకోవాలని,పాఠశాలలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మా ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సునీత,పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రభాకర్ రెడ్డి,గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయులు కిషన్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి తండా,వడ్లం గ్రామాలలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులు,కుబ్యా నాయక్ తండాలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొన సాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనుల సమాచారం ఎప్పటికప్పుడు అదికారుల ద్వారా తెలుసుకుని నాయకులను,అధికారులను సమన్వయ పరిచి పనులు వేగంగా కొనసాగే విధంగా ఎమ్మెల్యే చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్ప మోహన్,మల్లప్ప పటేల్ ,శ్యామప్ప,పండరి,అహ్మద్,గంగా గౌడ్,భార్యా నాయక్,పాండు నాయక్ ,శ్రీనివాస్,బాబుదేశాయ్,మష్ణుపటేల్,ఇస్మాయిల్ పటేల్,ఆకుల రాంచందర్,అంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ నగర్లో 'భూ' కబ్జాదారుల ఆగడాలు...?

## బౌన్సర్లను పెట్టుకొని భూమిని కబ్జా చేస్తున్నారన్న రైతు మహేందర్ అవేదన

## రైతులకు బౌన్సర్ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది

## పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన భూ వివాదం

## న్యాయం చేయాలని మీడియాని, పోలీసులను ఆశ్రయించిన రైతు మహేందర్





మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ గ్రామంలో రైతు అలువాల మహేందర్ కు తనకు ఉన్న 0. 21 గుంటల భూమిని తనకు ఇవ్వకుండా దౌజన్యంగా బౌన్సర్లని పెట్టి ప్రికాస్టింగ్ వేస్తున్న ప్రపోలజిక్స్ కంపెనీ ప్రతినిధులు...సర్దార్ నగర్ గ్రామం నుండి 12 మంది రైతుల వద్ద 21 ఎకరాల 14 గుంటలు కొనుగోలు చేసిన ప్రపోలజిక్స్ కంపెనీ ప్రతినిధులు రెండు రోజుల నుంచి ఫ్రీ కాస్టింగ్ వాళ్లు వేసేందుకు బౌన్సర్ల సాయంతో భారీగా మొహరించిన కంపెనీ ప్రతినిధులు...సర్దార్ నగర్ గ్రామానికి చెందిన రైతు మహేందర్ 0. 21 గుంటల భూమిని, విక్రమ్ రెడ్డి వద్ద నుండి 28-12-2024 కొనుగోలు చేసిన మహేందర్20 మంది భౌన్సను తీసుకొచ్చి తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించి భయభ్రాంతులను గురి చేస్తున్నారని మహేందర్ ఆందోళన చేశారు.ఏడి సర్వే పెట్టి తనకు ఎక్కడ వస్తే అక్కడ భూమిని తీసుకోవాలి అంటున్న సదరు రియల్ ఎస్టేట్ కంపెనీ ప్రతినిధులు విక్రమ్ రెడ్డి అతను 21 గుంటల భూమిని ఎస్ ఆర్ ఓ మహేశ్వరం నుండి రిజిస్ట్రేషన్ చేసి నాకు చూపించిన పొలంలోనే వ్యవసాయం చేసుకుంతున్న రైతు ఇది తన వ్యవసాయ భూమిని ఇచ్చి తనకు న్యాయం చేయాలంటూ రైతు ఆందోళన చేశారు ఇరు వర్గాలు ఆందోళనకు దిగడంతో రంగంలోకి దిగిన పహాడీషరీఫ్ పోలీసులు ఇద్దరికీ సర్ది చెప్పడంతో ఇరువర్గాలు సర్దుమనిగారు.

# మిర్యాలగూడ అభివృద్ధికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గళం



మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్: మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ పరిధిలో జరగనున్న, జరిగే పనులకు నిధులు కేటాయించాలని, సమస్యల, అభివృద్ధిపై రాష్ట్ర శాసనసభలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మంగళవారం గళం విప్పారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ ఈరోజు ఇక్కడ నిల్చునే ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు పేరు పేరున పాదాభివందనాలు తెలిపారు. నియోజకవర్గ సమస్యలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అదనపు భవన నిర్మాణం దాదాపు 80 శాతం పూర్తయిందని మిగిలిన పనులు కూడా వేగవంతంగా పూర్తయ్యేందుకు నిధులు విడుదల చేసి సహకరించాలని కోరారు.దామరచర్ల మండల పరిసరాలలో గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని అన్నారు.మిర్యాలగూడ ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్ మిల్స్ ఉన్న పారిశ్రామిక నియోజకవర్గంలోని పట్టణానికి, పరిశ్రమలకు వేరు వేరుగా కరెంట్ సప్లై చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ పరిసరాలలో అత్యధికంగా గిరిజన తండాలు ఉన్నాయని వారందరికీ ప్రత్యేక ఇండ్లను మంజూరు చేసి వారికి అండగా ఉండాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలోని నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టులోని పొలాలకు నీరు అందక రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, పంట చేతికి రాలేదని ఏప్రిల్ 15 వరకు సాగర్ నీటిని విడుదల చేయాలని కోరారు.దామరచర్ల, అడవీదేవులపల్లి మండలాల పరిసరాలలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న రైతులకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో పట్టాలు ఇచ్చారు. ఇప్పటివరకు మళ్లీ వారిని ఎవరు పట్టించుకోలేదని అక్కడే వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్న రైతులకు భూమాత ప్రాజెక్ట్ ద్వారా పట్టాలు అందజేయాలని కోరారు.దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల పరిసరాల్లో నదులు ఉన్నప్పటికీ అక్కడి ప్రజలు త్రాగు నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత వేసవి కాలంలో త్రాగు నీటి సమస్య మరింత అధికం అయ్యేలా ఉంది వారికి త్రాగు నీటిని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు.మిర్యాలగూడ పట్టణంలోని రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా ఎస్డిఎఫ్ ఫండ్స్ మంజూరు చేయాలని కోరారు.అంతేకాదు దామరచర్ల వాడపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన ప్రసిద్ధి దేవాలయాలు ఉన్నాయని రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంతోమంది భక్తులు ఆ దేవాలయాలను సందర్శించుకునేదుకు వస్తుంటారు దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన 4 ఎత్తిపోతల పథకాలు త్వరగా పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ఆర్ అండ్ బి లింక్ రోడ్స్ ఏర్పాటు చేయడంతో పాటు మంజూరయిన నాలుగు నూతన ఫ్లైఓవర్స్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంభించాలని కోరారు.అలాగే వాడపల్లి , గణేష్ పాడ్ ల మధ్య బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. అదేవిధంగా యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లు లు , భూములు, కోల్పోయిన గ్రామస్థులకు, రైతులకు ఆర్ అండ్ ఆర్ బాధితులకు త్వరగా ఉద్యోగాల పత్రాలు అందజేయాలని కోరారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ గజస్తంభ వార్షికోత్సవం లో పాల్గొన్న ప్రహ్లాదరావు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామ ఆంజనేయ స్వామి ఆలయ గజస్తంభ తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహల్లాదరావు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య , బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,బీజేపీ మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రామిరెడ్డి, దిశ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరాం చవాన్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, గ్రామస్తులు మాజీ సర్పంచ్ గడుసు బాలయ్య,కామని పల్లి నర్సింహులు, సున్నలి అంజలయ్య,ఈడిగి యాదయ్య, బుక్క లక్ష్మయ్య, ఈ హన్మంతు, జీ శ్రీనివాస్, రాంగి రవి, ఈ శ్రీశైలం,చాకలి శ్రీశైలం, బొక్క బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు....



# బీసీ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవం గా ఆమోదించి అర్శనీయం

## మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం హర్షించదగ్గ విషయమని బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో వారు విలేకరులతో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు42% స్థానిక సంస్థలు రిజర్వేషన్స్ కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు.అతి తక్కువ సమయంలో బిసి కులగనన నిర్వహించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీకి అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి.రామచంద్రయ్య బిసి సెల్ మండల అధ్యక్షుడు మహేష్,కుల్కచర్ల మాజీ ఎంపిటిసి ఆనందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమృతయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు జంగయ్య, కామనపల్లి వెంకటయ్య,అంబదాస్ తదితరులు పాల్గొన్నారు



# కల్వకుర్తి బిఆర్ఎస్వి నాయకులు ముందస్తు అరెస్టు

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఇకనుండి ఎలాంటి సభలకు, ధర్నాలకు, సమావేశాలను నిర్వహించవద్దంటూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్కులర్ జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం టిఆర్ఎస్వి అసెంబ్లీ ముట్టడి చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కిషోర్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ లను కల్వకుర్తి పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి కల్వకుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన హైస్కూల్ క్లాస్మేట్స్



క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి : నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన హోం గార్డు గంట నరేష్(40) గత నెలలో సాగర్ కాల్వలో పడి మృతి చెందారు. గంట నరేష్ తో పాటు నేలకొండపల్లి హైస్కూల్లో చదివిన మిత్రుల బృందం వారి కుటుంబానికి అండగా నిలవాలని నిశ్చయించుకొని వారి పిల్లల పేరు మీద మిత్రులందరి నుండి కలెక్ట్ చేసిన 56 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి వారి పిల్లల భవిష్యత్తు భరోసా కు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫిక్సడ్ డిపాజిట్ బాండ్ ని వాళ్ళ కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గంట నరేష్ మిత్రులు కాశీబోయిన శ్రీనివాస్ రామావరపు నాగరాజు దేవరశెట్టి మురళి మాగం ఉపేందర్(కళ్యాణ్ ) వెలగపూడి శేఖర్ సయ్యద్ ఖాసీం (జర్నలిస్ట్) పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా లో పలు సమస్యలపై సీఎం రేవంత్ ని కలిసిన టీజెఎస్ నేత గోపగాని శంకరరావు



క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి : ఖమ్మం జిల్లాకు సంబందించిన పలు సమస్యలు సాగు నీటి ప్రాజెక్టులు వలస ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి వినతిపత్రం సమర్పించిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తో పాటు తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు ఉన్నారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసిన చిలుక మధు

ఎల్బీనగర్, క్రైమ్ మిర్రర్: గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని సోమవారం గచ్చిబౌలిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం మార్కెట్ అభివృద్ధి కొరకై పలు అంశాలపై చర్చించామని చిలుక మధు మీడియాకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ సీ.హెచ్ భాస్కర చారి, బండి మధుసూదన్ రావు, రఘుపతిరెడ్డి, అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, నవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 19-3-2025


# ట్రినిటీ లో జంగిల్ సఫారీ- ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమం




ట్రినిటీ పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల



**చౌటుప్పల్, మార్చి 18, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ట్రినిటీ పాఠశాలలో కిడ్స్ జోన్ లో ప్రీ ప్రైమరీ పిల్లలకు జంగిల్ సఫారీ- ఫ్యాన్సీ డ్రెస్ కార్యక్రమం మంగళవారం పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ట్రినిటీ పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. కిడ్స్ జోన్ ఎల్ కే జీ, యూకేజీ, ప్రీ ప్రైమరీ విద్యార్థులకు అడవిలో ఉన్న జంతువుల పేర్లను, జంతువులు చూడగానే గుర్తించగలిగే మేధస్సు ఉంటుందని అన్నారు. అడవిలో ఉన్న వివిధ రకాల వృక్షాల ఉపయోగాలు పిల్లలకు తెలియజేశారు. విద్యార్థులు తమకు నచ్చిన జంతువుగా దుస్తులు ధరించి వచ్చి వాటిపై కొన్ని వాక్యాలు చెప్పారని అన్నారు. వేదికపై ప్రదర్శన ఇచ్చే అవకాశం ఇవ్వడం ద్వారా చిన్న పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం. పిల్లలు తమ చుట్టూ ఉన్న జంతువుల గురించి తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారన్నారు. మానవ జీవితంలో జంతువుల ప్రాముఖ్యతను కూడా వారు వివరించారన్నారు. అలాగే ప్రకృతి కాపాడాలని నీరు ని వృధా చేయవద్దని విద్యార్థులకు తెలిపారు. భవిష్యత్ తరాల కోసం జంతువులను రక్షించడం గురించి అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. విద్యార్థులు తమ ప్రసంగం, అందించిన సందేశం, సృజనాత్మకంగా దుస్తులు ధరించే విధానంపై వారి విశ్వాసాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కె వి బి కృష్ణారావు, కిడ్స్ జోన్ ఇంచార్జ్ లోవ కుమారి, స్వరూప, సుమలత, భార్గవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రజకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాతరాజు దశరథ, వడ్డెబోయిన వెంకటేష్




**చౌటుప్పల్, మార్చి 18, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** బడ్జెట్లో రజక వృత్తి దారులకు వెయ్యి కోట్లు కేటాయించి రజకుల ను ఆదుకోవాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాతరాజు దశరథ, వడ్డెబోయిన వెంకటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండలం జై కేసారం, యస్ లింగోటం, చిన్నకొండూర్ గ్రామాలలో జరిగిన సభ్యత్వ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బాతరాజు దశరథ, వడ్డెబోయిన వెంకటేష్ లు మాట్లాడుతూ... బడ్జెట్లో రజక వృత్తి దారులకు 1000 కోట్లు కేటాయించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గతంలో రాష్ట్ర ప్రభుత్వం రజక సంక్షేమం కోసం రూ. 250 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చిందని, దాంట్లో కేవలం 183 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందని అందులో అత్యధికంగా విద్యుత్ బకాయిలు మాత్రమే చెల్లించారని అన్నారు. సంక్షేమ రంగాలకు, మోడ్రన్ ధోబి గాట్లు ఏర్పాట్లకు, సంక్షేమ వ్యక్తిగత రుణాల కోసం వీటన్నిటి అవసరాల కోసం బడ్జెట్లో 1000 కోట్ల రూపాయల కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా రజక ఫెడరేషన్ కు పాలకవర్గాన్ని నియమించాలని అన్నారు.ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకుల కు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వివిధ దేవస్థానాల్లోని వృత్తిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో ఉచిత విద్యుత్ బకాయిలను చెల్లించకపోవడంతో ఇస్త్రీ చేసుకుంటూ జీవనం సాగించే వృత్తి దారులపై అదనపు ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో వృత్తిదారుడు ఏసిడి బిల్లు ఉచిత విద్యుత్ పథకం ప్రారంభమైన తర్వాత కొద్ది రోజుల నుండి రూ.2000 నుండి రూ.4000 వరకు అంతకు ఎక్కువగా కూడా అదనంగా చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించకపోవడంతో విద్యుత్ అధికారులు ఇచ్చే బిల్లుల్లో 30 నుండి 60 వేల వరకు బిల్లులు ప్రింట్ ఇవ్వడంతో వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలను చెల్లించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు అవనిగంటి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు పెడగంటి లింగస్వామి, పెడకంటి రమేష్, కల్మాకుల సాలయ్య, పెడకంటి కుమారు, పెడకంటి మహేష్, పెడకంటి బీమారాజు, ఎలుకరాజు సుధాకర్, ఎలకరాజు యాదగిరి, బాతరాజు వెంకటేష్, పి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బిళ్ళ మురళికి ఘన సన్మానం

చౌటుప్పల్, మార్చి 18, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం చిన్న కొండూరు రోడ్డులో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పాలకవర్గ ప్రమాణ స్వీకారం తో నూతన కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ, అయ్యప్ప దేవాలయ చైర్మన్ కామిశెట్టి భాస్కర్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ ముఖ్యులు, అయ్యప్ప దేవాలయ ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్, భీమిడి మోహన్ రెడ్డి, కాసోజు యాదయ్య చారి, కాసోజు లింగా చారి, ఎల్లంకి ఎల్లయ్య కాసోజు నరసింహాచారి, కొంతం మోహన్ రెడ్డి, కాసోజు గోవర్ధన చారి, నాంపల్లి వెంకన్న, వందనపు వెంకటేష్, గగనబోయిన జగన్, కందుల అశోక్ రెడ్డి, కాసోజు నారాయణ చారి, సుక్క సుదర్శన్, ఓట్స్ నరసింహ, తడక అమర్, కాసోజు మధు, ఓట్స్ రాజు, వలందాస్ యోగేష్, దేశగోని రాజు తదితరుల పాల్గొన్నారు.





**బేడ బుడిగ సంఘం ఆధ్వర్యంలో బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలకు ఘన సన్మానం**

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రత్నా నగర్, బేడ బుడగ జంగాల కాలనీలో బేడ బుడిగ సంఘం ఆధ్వర్యంలో రామాలయం నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నికైన బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, తూర్పాటి నరసింహ, రత్న నగర్ ముత్యాలమ్మ గుడి కమిటీ అధ్యక్షులు తూర్పాటి శంకర్, పస్తం యాదయ్య, కృష్ణ, తూర్పాటి దశరథ, పస్తం రాంబాబు, తూర్పాటి యాదయ్య, కళ్యాణ్, సత్తయ్య, వస్తాం బుజ్జమ్మ, మల్లమ్మ, ఎల్లమ్మ, వెంకన్న, శీను తదితరులు పాల్గొన్నారు.

ఈ రోజు సమగ్ర జిల్లాఅధికారుల సముదాయ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అన్నా ప్రసన్న కుమారి గారి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో పనిచేయు చున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు మరియు డేటా ఎంట్రీ చేయుటకు డిసిగ్నేటెడ్ చేయ బడిన సిబ్బందికి ఇ- హెచ్. ఎం. ఐ.సి. ( ఇ - హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) పైన శిక్షణా కార్యక్రమమును నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం లకు వచ్చే రోగుల వివరములను డిజిట లైజేషన్ చేయుటకు ఈ పోర్టల్ ఏర్పాటు చేయడమైనది అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ. పి. మాడ్యూల్ పై శిక్షణ ఇచ్చుటకు మౌనిక ఎఫ్. ఎం. ఎస్. సపోర్ట్ ఇంజనీర్ మరియు మహేందర్ డిస్ట్రిక్ట్ డేటా మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి జయంతి వేడుకలు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:మాజీ డిప్యూటీ స్పీకర్ కీర్తిశేషులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి జన్మదినము వేడుకలు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కీర్తిశేషులు కొప్పుల హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజాదేవి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంతిగారి సురేందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరిగి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ముకుందా అశోక్, కౌన్సిలర్ రవీందర్, నాగేష్, రవి,విధ మండలాల నుంచి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు స్థానిక వీర్లపల్లి లో గల ఈశ్వర కృప వృద్ధుల ఆశ్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారు సందరిషించారు. ..



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోఅనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమ నిర్వహణ సమస్యల గురించి చర్చించి ఆశ్రమ అభివృద్ధికి తాను సహకారాన్ని అందించగలమని పేర్కొన్నారు ఆశ్రమ నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వహణ తీరును అభినందించిన కలెక్టర్ ఆశ్రమ లబ్ధి దారుల సంఖ్యను 25 నుండి 50 కి పెంచాలని సూచించారు ఈ ఆశ్రము జిల్లాకే ఆదర్శంగా ఉందని కొనియాడారు. ఈ ఆశ్రమానికి అవసరం అయిన మినీ సోలార్ ప్లాంట్ తో పాటు తాత్కాలికంగా అనారోగ్యానికి గురైన వృద్ధులకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయగలమని. ఆర్వో ప్లాంట్లను అంబులెన్స్ ను ప్రభుత్వం నుండి ఇప్పించగలనని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాలరావు, సిడిపిఓ అలేఖ్య పటేల్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, సీనియర్ సిటిజన్స్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పిటి స్వామి, డైరెక్టర్లు గంట సత్తయ్య, డాక్టర్ ఆనంద్ బాబు, డి డబ్ల్యూ ఓ శాఖ ఉద్యోగులు ఆశ్రమ వాసులు తదితరులు పాల్గొన్నారు.ధన్యవాదములు.. FRO-Swarnalatha పెద్దపల్లి జిల్లా.

క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 బుధవారం 19-3-2025

# లింగ నిర్ధారణజిల్లా ధర్మారంలో వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి అన్న ప్రసన్న

పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరో రోజున రాత్రి ధర్మారం లోని సూర్య ఆదిత్య నర్సింగ్ హోమ్ నందు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లు చేయుచున్నారు అనే సమాచారం మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డాక్టర్ జి . అన్నా ప్రసన్న కుమారి డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఇతర వైద్య సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది కలిసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ నర్సింగ్ హోమ్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ మరియు పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్ ( గర్భస్థ శిశువు లింగ ఎంపిక నిషేధిత చట్టం) నిబంధనలు సరిగా పాటించని కారణంగా ఆసుపత్రి మరియు స్కానింగ్ సెంటర్ ల రిజిస్ట్రేషన్ లను సస్పెండ్ చేసి, స్కానింగ్ మిషన్ మరియు ఆసుపత్రిని సీజ్ చేయడం జరిగినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డా. జి. అన్నా ప్రసన్న కుమారి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేయడం జరిగినది. ఈ నర్సింగ్ హోమ్ కు 9 బెడ్స్ తో నడుపుటకు అనుమతి ఉండగా 25 కంటే ఎక్కువ బెడ్స్ తో నడుపుచున్నారు. ఈ ఆస్పత్రిలో పునర్నిర్మాణ పనులు అనగా సివిల్ వర్క్స్ నడుచుచుండగా అదే అపరిశుభ్రమైన వాతావరణం లో ఉన్న ఆపరేషన్ థియేటర్లో ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుంది. కనీస పేషెంట్ భద్రత కూడా తీసుకోవడం లేదు. సరిగా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ చేయడం లేదు మరియు చట్ట ప్రకారం రెండు సంవత్సరముల వరకు గర్భిణీలకు స్కానింగ్ చేసిన వివరాలను జాగ్రత్త పరచవలసి ఉండగా అలా చేయడం లేదు. డా. లావణ్య, గైనకాలాజిస్ట్ మాత్రమే స్కానింగ్ చేసే అర్హత ఉండగా వారితో పాటు అర్హత లేకున్నా డా శ్రీనివాస్ , ఎం. బి. బి. ఎస్. కూడా స్కానింగ్ చేస్తున్నాడు. డా. లావణ్య వైద్య మరియు ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఉద్యోగి. వీరికి ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రాక్టీస్ చేయుటకు అర్హత లేదు. స్కానింగ్ రికార్డులకు, ఫామ్ %-% ఎఫ్ లకు మరియు ఒ.పి. రిజిష్టర్ లో ఉన్న




వివరాలకు పొంతన కలవడం లేదు. ఇలాంటివి గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేసి అబార్షన్ లను నిర్వహించుచున్నారు అనుటకు అస్కారం కలుగుచున్నవి. అనుమతి లేని డాక్టర్ లు కన్సల్టేంట్ గా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఆసుపత్రి గతంలో నోటీసు ఇచ్చినను, సరి చేసుకోకుండా అలానే కొనసాగుచున్నది. ఇలా నిబంధనలకు విరుద్ధంగా నడుపు తున్నందున ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఈ నర్సింగ్ హోమ్ రిజిస్ట్రేషన్ ను సస్పెండ్ చేసి, సీజ్ చేయడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమములో స్థానిక పోలీస్ లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హాల్ టికెట్ ఇవ్వని ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి - దబ్బటి శేఖర్

### సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్



**చౌటుప్పల్, మార్చి 18, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** ఈ నెల 21 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని , విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా తల్లిదండ్రులను ఫీజుల పేరుతో ఇబ్బంది పెట్టే ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు ఎవరికి ఎలా ఫిర్యాదు చేయాలో అని అయోమయానికి లోనవ్వకుండా మండల విద్యాశాఖ అధికారికి, జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# జర్నలిస్టులను విమర్శిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన ఊరుకునేది లేదు అంటూ కటుకూరి సందీప్ హెచ్చరిక



తెలంగాణ అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులపై చేసిన విమర్శలు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. "ఎవరు నిజమైన జర్నలిస్టులు..? ఎవరు నకిలీ జర్నలిస్టులు..?" అంటూ చేసిన వ్యాఖ్యలు స్వేచ్ఛా హక్కులపై అనేక సందేహాలను రేకెత్తిస్తున్నాయి.అంతేకాక, ముఖ్యమంత్రి మాటల వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటి?

మీడియాపై నిర్బంధం విధించాలనుకుంటున్నారా..?

పాత్రికేయుల గొంతును నొక్కే కుట్ర ఏదైనా జరుగుతోందా..?

**లేక ప్రజాస్వామ్యాన్ని ప్రక్షాళన చేయాలనే కొత్త సిద్ధాంతం తెరపైకి తెస్తున్నారా..?**

జర్నలిజం ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంబం. అది ధ్వంసమైతే ప్రజాస్వామ్యమనే భవనం నిలబడగలదా?

**సత్యం వెలుగులోకి తేవడమే పాపమా..?**

జర్నలిజం అంటే వాస్తవాలను విశ్లేషించడం, ప్రభుత్వాల తప్పులను ఎత్తిచూపించడం, ప్రజా సమస్యలను ఎండగట్టడం. అలా చేస్తే జర్నలిస్టులపై ఆరోపణలు చేయడం సమంజసమేనా?

**"ఒక్క సిరా చుక్క చరిత్రను మార్చగలదు!"**

"ఒక్క సిరా చుక్క నియంతల పతనానికి కారణమైంది!"

ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి జర్నలిస్టులపై ఇలా మాట్లాడిన దాఖలా లేదు. అసెంబ్లీ వేదికగా సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మీడియా స్వేచ్ఛపై ముప్పుగా మారుతున్నాయనే భావనను కలిగిస్తున్నాయి.

**జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి!**

తెలంగాణ ప్రజల కోసం ప్రశ్నించే నాయకుడు మన సందీప్ అన్న పెద్దపల్లి పార్లమెంట్ మీ..కట్కూరి సందీప్ %ఖూ్రా 8897221817??%??ఈ వ్యవహారంపై ఘాటుగా స్పందించారు.

?? "మీ గెలుపు వెనుక మా సిరా ఉంది.. ఇప్పుడు అదే సిరాను చీల్చేస్తారా..?"

?? "సత్యాన్ని వెలుగులోకి తెచ్చిన పాత్రికేయులను భయపెట్టడం ఎవరి ప్రయోజనం?" జర్నలిస్టుల హక్కులను కాలరాస్తే, ప్రజాస్వామ్య స్ఫూర్తి పెద్ద సంక్షోభంలో పడిపోతుంది. జర్నలిస్టులకు ముఖ్యమంత్రి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని యూనియన్ డిమాండ్ చేసింది. లేకపోతే ఉద్యమ బాట తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ప్రజల తీర్పు తుదిరాతగా మారుతుంది!

"స్వేచ్ఛను అణచే పాలన ఎప్పుడూ నిలవలేదు!"

"సత్యం నిలుస్తది %-% అసత్యం కూలిపోతది!" ప్రభుత్వాలు మారతాయి.. నాయకులు మారతారు.. కానీ చరిత్రను మార్చిన సిరా చుక్క ఎప్పటికీ నిలుస్తుంది!

# మూసీ పునరుజ్జీవనంపై వెనకడుగు లేదు

**మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం**

హైదరాబాద్,మార్చి18(ఆర్ఎన్ఎ): మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తామని చెప్పారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంపై శాసనమండలిలో సభ్యులు మహేశ్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. మూసీ ఒడ్డున ఉంటున్న పేదలు, మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వాళ్ల ఇతరులను నమ్మి మోసపోయారని గుర్తించి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు- చేస్తున్నం. తెలిసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. తెలియకుండా ఇబ్బంది పడుతున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గంగానది, సబర్మతి నది పునరుజ్జీవం కార్యక్రమానికి ఇచ్చినట్లు- మూసీ నదికి కూడా నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే అనేక సార్లు సీఎం కూడా కోరారని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్, యూపీలపై చూపిస్తున్న ప్రేమ తెలంగాణ రాష్ట్రంపై చూపించడం లేదని విమర్శించారు.

# ఓయూలో ఆంక్షలు అప్రజాస్వామికం: చెరుకు శివ కుమార్ గౌడ్

### పోరాటాల పురిటిగడ్డ, తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ ఉస్మానియా యూనివర్సిటీ

### నిరసన హక్కును హరించడం అమానుషం



**చౌటుప్పల్, మార్చి 18, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ స్వతంత్ర్య ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శివ కుమార్ గౌడ్ మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పోరాటాల పురిటిగడ్డ, తెలంగాణ ఉద్యమానికి గుండెకాయలాంటి ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలు విధించడం అప్రజాస్వామికమని అన్నారు. నిరసన తెలిపే హక్కును హరిస్తూ ఆంక్షలు విధించడం అమానుషమని మంగళవారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఇది పూర్తి రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా ఆయన అన్నారు. ఓయూలో విద్యార్థుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిరసన హక్కు ప్రతి పౌరుడికి ఉన్న ప్రాథమిక హక్కు అనే సంగతి కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిందని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థులను అణచివేయడం మాని.. వారి సమస్యలు తెలుసుకోవాలని ఆయన సూచించారు. తక్షణం ఆంక్షల ఉత్తర్వులను రద్దు చేసి.. అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మళ్లీ తుంగలో తొక్కాలనే కుట్ర జరుగుతున్నదని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థి ఉద్యమాలు, ఆందోళనలను నిషేధించడమంటే ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలను నులిమేయడం అత్యంత దౌర్భాగ్యమని ఆరోపించారు. నిరంకుశ పోకడలను మానుకొని, జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోవిందమ్మ గోపాల్ రెడ్డి ఎన్నిక

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గోవిందమ్మ గోపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు రాజకీయ ప్రముఖులు, రైతు సంఘాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు.గోవిందమ్మ గోపాల్ రెడ్డి సుదీర్ఘ అనుభవం, ప్రజా సేవ పట్ల ఉన్న నిబద్ధత ఆమెను ఈ పదవికి అర్హురాలిగా నిలిపాయని నేతలు అభిప్రాయపడ్డారు. వ్యవసాయ మార్కెట్ కమిటీకి సంబంధించిన విధులు, రైతుల సమస్యలు, మార్కెట్ లో అవకాశాలను సమర్థంగా నిర్వర్తించే సామర్థ్యం గోవిందమ్మ గోపాల్ రెడ్డికి ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గోవిందమ్మ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "రైతుల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం. వారి పంటలకు సరైన ధర, సౌకర్యవంతమైన మార్కెట్ వ్యవస్థ అందించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.రైతుల హక్కులను కాపాడేందుకు, వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ఆమె చేపట్టే చర్యలు విజయవంతమవ్వాలని శంకర్పల్లి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



# మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని : జే ఏ సి డిమాండ్

### మహేశ్వరం గతంలో ధనేశ్వరం, ఇప్పుడు మహేశ్వరం అభివృద్ధిలో వెనుకబడిన ధనేశ్వరం

### ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని కలపాలని కథం తొక్కిన మహేశ్వరం మండల నాయకులు

### మహేశ్వరం మండలంలో ఉన్న 33 గ్రామాలు ఫ్యూచర్ సిటీలో కలపాలను గ్రామస్తుల డిమాండ్

### మహేశ్వరం ఫోర్త్ సిటీ జే ఏ సి చెర్మెన్ గా. వత్తుల రఘుపతి ఎన్నిక

మహేశ్వరం ప్రతినిది (క్రైమ్ మిర్రర్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలాన్ని 33 గ్రామాలతో కలిపి ఫ్యూచర్ సిటీలో కలపాలని మహేశ్వరం మండల అఖిలపక్ష నాయకులు మహేశ్వరం లో అఖిలపక్ష సమావేశంలో సీనియర్ జర్నలిస్టు రఘుపతి, కర్నాటి మనోహర్ ఆధ్వర్యంలో భారీ నిరసనలు చేశారు దీనిలో భాగంగానే %జీూజ% కమిటీని ఎన్నుకొని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి మహేశ్వరం ను ఫ్యూచర్ సిటీ ని కలపాలని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి సిపిఎం పార్టీల నాయకులు మాట్లాడుతూ.. రోజురోజుకు మహేశ్వరం మండలం ఉనికి కోల్పోతుందని నాయకులు ఆవేదన వ్యక్తపరిచారు. ఫోర్త్ సిటీలో కలిపితే మహేశ్వరం మండలం అభివృద్ధి జరుగుతుందని నాయకులు గ్రామస్తులు డిమాండ్ చేసారు.మంత్రులు అధికారులు.మన మహేశ్వరం నుండి అవసరం అయితే రోడ్ దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు మహేశ్వరం మండలంలో సరైన నాయకులు లేక మహేశ్వరం మండలం వెనుకబాటుకు గురవుతుందని తెలిపారు. ఇక్కడి నాయకుల అనైక్యత వల్లనే అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. నియోజకవర్గ ఏర్పడి దాదాపు 15 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ అభివృద్ధికి దూరంగా ఉందని అన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం రాజకీయాలను పక్కనపెట్టి ముందుకు సాగాలని అన్నారు. మహేశ్వరం నుండి అన్ని కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఎందుకు మాట్లాడడం లేదని అన్నారు.




కాంగ్రెస్ బిజెపి నాయకులను కలుపుకొని పోయి పెద్ద ఎత్తున ఉద్యమానికి తెరలేపాలని అన్నారు. మహేశ్వరంలో జరుగుతున్న ఉద్యమానికి ఇతర పార్టీల నాయకుల మద్దతును కోరి ముందుకు సాగాలని వారు సూచించారు. జేఏసీ సన్నగా కమిటీ సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో కర్నాటి చంద్రకాంత్ అదేవిధంగా వివిధ గ్రామాల నాయకులు గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఉపాధిహామిని నీరుగార్చే యత్నం

## రాజయసభలో సోనియా ఆవేదన

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం బలహీనపరచడం బాధాకరం అని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ సోనియా గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై రాజ్యసభలో సోనియా మాట్లాడారు. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని క్రమపద్ధతిలో బలహీనపరచడం చాలా ఆందోళనకరం అని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల్లో రూ. 86,000 కోట్లు స్తబ్దుగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పథకం బహుళ సవాళ్లను ఎదుర్కొంటోందని చెప్పారు. వేతన చెల్లింపుల్లో నిరంతరం జాప్యాలు జరుగుతున్నాయని ఆరోపించారు. అలాగే ప్రస్తుతం చెల్లిస్తున్న నగదు కూడా సరిపోదని.. దాన్ని రూ.400 కనీస వేతనంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సకాలంలో వేతనం ఇవ్వకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని సభ దృష్టికి సోనియా తీసుకొచ్చారు. ఇక పథకాన్ని మరింత విస్తరించడానికి తగినంతగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని కేంద్రాన్ని సోనియా కోరారు.



# విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు

## ఎన్‌సిసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు

## ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు చర్చలో లోకేశ్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు తీసుకొచ్చామని, అందులోని లోపాలు సరిదిద్ది కొత్త చట్టం తెస్తామన్నారు. ఎన్‌సిసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటుపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామన్నారు. యువగళం పాదయాత్రలో చేనేతలో కష్టాలు ప్రత్యక్షంగా చూశానని, చేనేత కళాకారులకు ఉచిత విద్యుత్‌కు క్యాబినెట్ ఆమోదం సంతోషాన్నిచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు 2025ను మంత్రి లోకేష్ సభలో ప్రవేశపెట్టారు. బిట్స్ ప్రాంగణాన్ని అమరావతిలో ఏర్పాటు కోసం 70 ఎకరాలను కేటాయిస్తూ నిన్న కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. డీప్ టెక్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళిక చేస్తున్నారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేసే చేయాలని పఎ÷-లాన్ చేస్తున్నాం. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీ- బిల్లును తీసుకొచ్చాం. అందులో కొన్ని లోపాలు ఉన్నాయి, వాటిని సరిదిద్ది సరికొత్త చట్టాలను తెస్తాం' అని మంత్రి నారా లోకేష్ చెప్పారు.స్కూళ్లలో ఎన్సీసీతో పాటు- ప్లే గ్రౌండ్స్, ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులపై సభ్యుల ప్రశ్నలకు అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ సమాధానాలు ఇచ్చారు. ఎన్సీసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు-పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామని, త్వరలో ఈ అంశానికి సంబంధించి నిర్ణయం తీస్కుంటామన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులు, ఇతర అంశాలపై మానిటరింగ్ జరుగుతోందని మంత్రి లోకేష్ బదులిచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటు అయ్యిందన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు- కోసం కూడా ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించా మని.. టాటా లాంటి సంస్థలు కూడా వస్తున్నాయని వివరించారు. డీప్‌టెక్ యూనివర్సిటీ కూడా రాష్ట్రంలో ఏర్పాటు- చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ- రావాల్సి ఉందన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. ప్రైవేటు- విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా రాష్ట్రంలోనే నాణ్యమైన విద్యను అందించేలా సంస్థలను తీసుకురావాలని ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్.. దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు అయ్యేలా చర్యలు చేపడతామన్నారు.



# పిల్లలను కాలువలో తోసేసి తండ్రి అదృశ్యం

**కూతురు మృతి..ప్రాణ్యాలతో బయటపడ్డ కుమారుడు.. తప్పించుకున్న ఫైనాన్స్ రాజు కోసం గాలింపు**

**కోనసీమ,(క్రైమ్ మిర్రర్):** ఇద్దరు పిల్లలను కాలువలోకి తోసేసి తండ్రి అదృశ్యమైన ఘటనతో అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెంటూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తండ్రి పిల్లి రాజు గ్రామంలో రెండు కోట్ల రూపాయలు మేరకు అప్పులు కావడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక అదృశ్యం అయ్యాడు. పిల్లలు సందీప్, కారుణ్యలను రామచంద్రపురం మండలం తొగరువారి సావరం కాలువలో తోసివేసి.. ఆపై అదృశ్యమయ్యాడు. బాలుడు ఎలాగోలా ఒడ్డుకు చేరినా.. ఏడేళ్ల కారుణ్య ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని చూసి తల్లి విజయ శోకంలో మునిగిపోయారు. ఆర్థిక సమస్యలుంటే పరిష్కార మార్గాలు ఉంటాయని.. ఇలా చిన్నారులను తండ్రే ప్రాణాలు తీయాలనుకోవడం పట్ల వెంటూరు గ్రామంలో ఆవేదన వ్యక్తమవుతోంది. చెల్లెలు, తనను స్కూలు నుండి తీసుకుని వెళ్లి చనిపోదామని తండ్రి రాజు చెప్పాడని అంటున్నాడు ఈ ఘటనలో ప్రాణాలతో బయటపడిన కుమారుడు సందీప్. మొదట తనను, తర్వాత చెల్లిని కాలువలోకి తోసివేశాడని చెబుతున్నాడు. తాను కాలువలో ఊస పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డానని, చెల్లి కాలువలో మునిగిపోయి చనిపోయిందని చెప్పాడు. ఒక వ్యక్తిని లిఫ్ట్ అడిగి ద్రాక్షారామం పోలీస్ స్టేషన్లో విషయం చెప్పినట్లు సందీప్ తెలిపాడు. గ్రామస్తుల నుండి రెండు కోట్ల రూపాయలకు అప్పులు చేసి.. తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో పిల్లి రాజు అదృశ్యం అయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు. కుమార్తెను చంపివేయటం దారుణమని ఆవేదన చెందుతున్నారు. కూలినాలీ చేసుకుంటూ కష్టపడిన సొమ్ములు దాచుకుంటే.. ఫైనాన్స్ వ్యాపారి రాజు ఈ విధంగా చేశాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో అదృశ్యమైన ఫైనాన్స్ వ్యాపారి పిల్లి రాజు ఏమైపోయాడనేది మిస్టరీగా మారింది.

# లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో వైకాపా దాడులు

**దాడులకు తెగబడ్డ వారిపై కేసులు నమోదు చేయండి**

**సిపికి ఆదేశాలు ఇచ్చిన హోంమంత్రి అనిత**

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు లక్ష్మీ తిరుపతమ్మ తిరుణాలలో జరిగిన గొడవపై హోంమంత్రి వంగలపూడి అనిత సీరియస్ అయ్యారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పోలీసులపై రెచ్చిపోయి రాళ్లతో దాడిచేయడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ పాకెట్లు, బాటిళ్లు, రాళ్లు విసిరిన ఘటనలో పోలీసులకు, భక్తులకు గాయాలయ్యాయి. ఈ దాడి ఘటనకు కారణమైన వారందరిపై కేసులు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు హోంమంత్రి ఆదేశించారు. జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలవడంపై అతని పరిస్థితిపై ఆరా తీశారు. నందిగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలందించేలా చూడాలని ఆమె ఆదేశించారు. అదుపు చేసి రక్షించాలనుకున్న పోలీసులని చూడకుండా దాడికి దిగితే సహించబోమని హోంమంత్రి అనిత తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.ఎన్టీఆర్ జిల్లా, పెనుగంచిప్రోలు తిరుణాలలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. అడ్డుకున్న పోలీసుసిబ్బందిపై రాళ్లతో దాడులు చేశారు. ఈ ఘటనలో పోలీసులకు గాయాలయ్యాయి. లక్ష్మీ తిరుపతమ్మ చిన్న తిరుణాలలో తెలుగుదేశం , జనసేన, వైఎస్సార్‌సీపీ నేతల ఆధ్వర్యంలో ప్రభల ఊరేగింపు జరిగింది. టీడీపీకి చెందిన ప్రభ సెంటర్లో ఉండగా, వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రభ వర్గం రెచ్చగొట్టే చర్యలకు దిగింది. వాటర్ ప్యాకెట్లు బాటిళ్లు రాళ్లు విసిరారు. ఇది గమనించిన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు వెళ్లారు.



# అసెంబ్లీ ఆవరణలో అరకు కాఫీ స్టాల్

**రుచి చూసిన స్పీకర్, సిఎం తదితరులు**

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో రెండు అరకు కాఫీ స్టాళ్లను ఏర్పాటు చేశారు. వీటిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి గుమ్మడి సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న, డిప్యూటీ స్పీకర్ రఘురామ, పవన్‌కల్యాణ్‌కు చంద్రబాబు కాఫీ అందించారు. సీఎం సహా వారంతా కాఫీ రుచి చూశారు. శాసనమండలి ప్రాంగణంలో మరో కాఫీ స్టాల్‌ను ఛైర్మన్ మోషేను రాజు ప్రారంభించారు. కాఫీ రుచి బాగుందని వీరంతా కితాబునిచ్చారు. అరకు కాఫీని మరింత ఉధృతంగా ప్రమోట్ చేయాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు.

# అమెరికా ఫస్ట్ అంటే.. అమెరికా మాత్రమే కాదు

**యూఎస్ ఇంటిలిజెన్స్ చీఫ్ తులసి గబ్బర్డ్**

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** అమెరికా అధ్యక్షులు ట్రంప్ 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బర్డ్ మంగళవారం వ్యాఖ్యానించారు. రైసినా డైలాగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత్-అమెరికా సంబంధాన్ని విస్తరించడంలో చాలా అవకాశం ఉందని అన్నారు. గత నెల వాషింగ్టన్ డిసిలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ, ట్రంప్‌లు ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసే అంశాలపై దృష్టిసారించారని అన్నారు. ఈ సమావేశాన్ని ఇద్దరు పాతస్నేహితుల పున:కలయికగా అభివర్ణించారు. ట్రంప్ అమెరికా ఫస్ట్ పాలసీ మాదిరిగానే, ప్రధాని మోడీ ఇండియా ఫస్ట్ అనే పాలసీకి కట్టు-బడి ఉన్నారని అన్నారు. అమెరికా ఫస్ట్ అంటే అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని తులసి గబ్బర్డ్ అన్నారు. రెండు దేశాల మధ్య భాగస్వామ్యం, స్నేహం పెరుగుతూనే ఉంటాయని తాను విశ్వసిస్తున్నానని అన్నారు. శాంతి భద్రతల స్థిరత్వాన్ని ట్రంప్ కట్టుబడి ఉన్నారని అన్నారు.

# చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

**టరయల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం**


**ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య**

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకుతీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోను బెయిల్ మంజూరుచేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించింది.



# ప్రధాని మోడీతో ఇళయారాజా భేటీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ప్రధాని నరేంద్ర మోదీని ప్రముఖ సంగీత దర్శకుడు,రాజ్యసభ సభ్యుడు ఇళయరాజా మర్యాదపూర్వకంగా కలిశారు. సంబంధిత ఫొటోలను మ్యూజిక్ డైరెక్టర్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. మోదీజీతో ఎప్పటికీ మర్చిపోలేని సమావేశమిది. నా 'సింఫొనీ- వాలియంట్' సహా పలు అంశాలపై చర్చించాం. ఆయన ప్రశంసలు, మద్దతుకు కృతజ్ఞుడినని పేర్కొన్నారు. లండన్‌లో ఇటీవల ఇళయరాజా 'వాలియంట్' పేరిట మ్యూజికల్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. లండన్‌లో వెస్టర్న్ క్లాసికల్ సింఫొనీ నిర్వహించిన తొలి ఆసియా మ్యూజిక్ కంపోజర్‌గా ఇళయరాజా రికార్డు సృష్టించారు. కొన్ని రోజుల క్రితం చెన్నై తిరిగొచ్చిన ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంగీతానికి వయసుతో సంబంధంలేదన్నారు. భవిష్యత్తులో.. 13 దేశాల్లో 'వాలియంట్' నిర్వహించనున్నారు.



# మహిళను చంపి ముక్కలుగా కోసి...

**అనకాపల్లి,(క్రైమ్ మిర్రర్):** ఓ మహిళను చంపి ఆమె శరీర భాగాలను బెడ్‌షీట్‌లో మూటకట్టి కల్వర్టు కిందపడేశారు. ఈ సంఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బయ్యవరం గ్రామ శివారులో కల్వర్టు కింద ఓ బెడ్‌షీట్‌లో మాంసపు ముద్దలు, రక్తపు మరకలు కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బెడ్‌షీట్‌ను పరిశీలించగా ఓ మహిళ చేయి, కాళ్లు ఉన్నట్టు- గుర్తించారు. మృతురాలి వయసు 40 ఏళ్లు ఉంటాయని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, వివిధ పోలీస్ స్టేషన్లలో మిస్సింగ్ కేసు వివరాలతో పాటు- స్థానిక సిసి కెమెరాలను పరిశీలిస్తున్నామని సిఐ స్వామి నాయుడు పేర్కొన్నారు.

# 50 ఏళ్లకే పెన్షన్ ప్రతిపాదన ఆలోచిస్తాం

## కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం

## మండలిలో పెన్షన్లపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** 50 ఏళ్లకు పెన్షన్లు ఇచ్చేందుకు పరిశీలన చేస్తున్నాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు యాభై ఏళ్లకే పెన్షన్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదేళ్ల సమయం తీసుకుంది. మేము రాగానే వెంటనే ఒక వెయ్యి పెంచాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండలిలో పలువురు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి పెన్షన్లు మొదలుపెట్టారు. 2014లో పెన్షన్ వెయ్యి నుంచి రెండు వేలకు టీడీపీ ప్రభుత్వం పెంచింది. వృద్ధాప్య పెన్షన్లతో పాటు మత్స్యకార, ట్రాన్స్ జెండర్ పెన్షన్లు కూడా ఇస్తున్నాం. కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం అని వివరించారు. ఏపీ శాసనమండలిలో పెన్షన్లపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్‌లు ఉన్నాయని, కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయని వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇప్పుడు పెన్షన్లు ఎన్ని తొలగించారని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారని, బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారు. బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదు. మీరు 50 ఏళ్లకే ఇస్తామన్న పెన్షన్లు ఇస్తారా? లేదా?. పెన్షన్ల పరిశీలన అంటూ తగ్గిస్తూ వెళ్తున్నారు. కూటమి నేతలు హామీ ఇచ్చిన విధంగా అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ డిమాండ్ చేశారు. 'జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్లు ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయి.

## పాకిస్థాన్ ఆల్‌రౌండర్‌కు మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా

క్రైస్ట్‌చర్చ్: పాకిస్థాన్ ఆల్‌రౌండర్ ఖుష్‌దిల్ షాకు .. మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్ వేశారు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20లో అతను ఉల్లంఘనకు పాల్పడ్డాడు. ప్రవర్తనా నియమావళి లెవల్ 2 ను ఉల్లంఘించినట్లు ఐసీసీ పేర్కొన్నది. మైదానంలో అనుచిత రీతిలో మరో ప్లేయర్‌ను ఢీకొట్టడం వల్ల మ్యాచ్ ఫీజులో కోత విధిస్తున్నట్లు ఐసీసీ తెలిపింది. దీనిపై ప్రకటన రిలీజ్ చేసింది. ఖుష్‌దిల్‌కు క్రమశిక్షణా రికార్డులో మూడు డీమెరిట్ పాయింట్లు కూడా జతకూడాయి. గడిచిన 24 నెలల కాలంలో ఇదే తొలి తప్పుగా చిత్రీకరించారు. ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో.. కివీస్ బౌలర్ జకరీ ఫోక్స్‌ను బ్యాటర్ ఖుష్‌దిల్ ఢీకొట్టాడు. వికెట్ల మధ్య పరుగు తీస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. తప్పును అంగీకరిస్తున్నట్లు ఖుల్‌దిల్ చెప్పాడు. ఐసీసీ విధించిన జరిమానాను ఆమోదించాడు.లెవల్ 2 ఉల్లంఘన ప్రకారం.. ఆటగాళ్లకు 50 నుంచి 100 శాతం వరకు మ్యాచ్ ఫీజులో కోత విధిస్తారు. లేదంటే రెండు సస్పెన్షన్ పాయింట్లు జోడిస్తారు. ఒకవేళ 24 నెలల్లో డీమెరిట్ పాయింట్లు నాలుగుకు చేరితే, అప్పుడు ఆ క్రికెటర్‌ను బ్యాన్ చేస్తారు. రెండు సస్పెన్షన్ పాయింట్లు ఉంటే ఒక టెస్టు లేదా రెండు వన్డేలు, లేదా రెండు టీ20ల నుంచి నిషేధం విధిస్తారు.





## ‘పెళ్లి కార్నర్’లో భారత హాకీ స్టార్లు

### 21న ఉదితను వివాహం చేసుకోనున్న మన్‌దీప్ సింగ్

షట్లర్లు సైనా నెహ్వాల్-పారుపల్లి కశ్యప్, ఆర్చర్లు దీపిక కుమారిఅతాను దాస్, హాకీ క్రీడాకారులు మౌనిక-ఆకాశ్‌దీప్... ఇలా పెళ్లాడిన ప్లేయర్ల జాబితాలో కొత్తగా మహిళా డిఫెండర్ ఉదిత దుహాన్, పురుషుల ఫార్వర్డ్ మన్‌దీప్ సింగ్‌లు కూడా చేరనున్నారు. భారత ప్లేయర్ల పెళ్లి బాజా ఇప్పటికే మోగుతోంది. శుక్రవారం (21న) జరిగే వేడుకలో మన్‌దీప్-ఉదితలు వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు. జలంధర్: మైదానంలో గోల్స్ కోసం ప్రత్యర్థులతో పోరాడే భారత హాకీ ప్లేయర్లు మన్‌దీప్ సింగ్, ఉదిత దుహాన్‌లు కాసేపు పెనాల్టీ కార్నర్లు, పెనాల్టీ స్ట్రోక్‌లు పక్కనబెట్టి, చేతుల్లోని హాకీ స్టిక్‌లకు సెలవిచ్చి కళ్యాణ మాలలు పట్టుకునేందుకు సిద్ధమయ్యారు. జలంధర్ (పంజాబ్)కు చెందిన మన్‌దీప్... హిస్సార్ (హరియాణా) అమ్మాయి ఉదితతో కలిసి ఏడడుగులు నడువనున్నాడు. భారత హాకీకి రెండు కన్నుల్లాంటి పంజాబ్, హరియాణా రాష్ట్రాలకు చెందిన ప్లేయర్ల మధ్య ఈ నెల 21న అంగరంగ వైభవంగా వివాహ వేడుక జరుగనుంది. ఈ మేరకు ఇద్దరి ఇళ్లు, కళ్యాణశోభను సంతరించుకున్నాయి. వీళ్లిదరి పెళ్లికి సంబంధించిన ప్రి%-%వెడ్డింగ్ షూట్ ఫొటోల్ని సామాజిక సైట్లలో పోస్ట్ చేశారు. 27 ఏళ్ల ఉదిత 2017లో జాతీయ జట్టుకు ఎంపికైంది. డిఫెండర్‌గా 127 మ్యాచ్‌ల్లో కీలక పాత్ర పోషించింది. ప్రత్యర్థి స్ట్రయికర్లను గోల్స్ చేయకుండా నిరోధించే ఆమె 14 గోల్స్ కూడా చేసింది. 30 ఏళ్ల ఫార్వర్డ్ ప్లేయర్ మన్‌దీప్ 2013లో భారత్ తరఫున అంతర్జాతీయ హాకీలో ఆరంగేట్రం చేశాడు. 15 ఏళ్లుగా 260 మ్యాచ్‌లాడిన మన్‌దీప్ 120 గోల్స్‌తో సత్తాచాటుకున్నాడు. పంజాబ్ పోలీస్ శాఖలో అతను డీఎస్పీగా ఉన్నాడు. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం గెలిచిన భారత జట్టులో మన్‌దీప్ సభ్యుడు కాగా... త్రుటిలో కాంస్యం కోల్పోయి నాలుగో స్థానంతో తృప్తి పడిన మహిళల జట్టులో ఉదిత ఉంది. పెళ్లికి ముందరి సంగీత్ కార్యక్రమం నేడు జరుగనుంది. భారత పురుషులు, మహిళా జట్ల ప్లేయర్లు ఈ వేడుకలో గానబజానాతో హడావుడి చేయనున్నారు. 21న ఉదయం 9 గంటలకు సిక్కు మత సంప్రదాయం ప్రకారం పెళ్లి జరుగనుంది. అనంతరం మరుసటి రోజు ఘనంగా రిసెప్షన్ (విందు)కు హాకీ, ఇతర క్రీడా ప్రముఖులు హాజరుకానున్నారు.

# టైటిల్ నిలబెట్టుకునేనా?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) గత ఎడిషన్‌లో పదేండ్ల విరామం తర్వాత టైటిల్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) తాజా సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. 2024 సీజన్ ఆరంభానికి ముందు అసలు అంచనాలే లేకుండా బరిలో నిలిచిన కోల్‌కతా%ా% టోర్నీ ఆసాంతం ఊపు మీదున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను క్వాలిఫయర్-1తో పాటు ఫైనల్‌లోనూ చిత్తు చేసి మూడో టైటిల్‌ను ఎగురేసుకుపోయింది. 2025లోనూ అదే మ్యాజిక్‌ను రిపీట్ చేసేందుకు డిఫెండింగ్ చాంపియన్స్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నా ఈసారి ఆ జట్టుకు పెను సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. దశాబ్ది విరామం అనంతరం తమకు ట్రోఫీని అందించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను సైతం పక్కనబెట్టి అతడిని వేలానికి వదిలేసిన కేకేఆర్ యాజమాన్యం.. ఈ ఫార్మాట్‌లో గొప్ప రికార్డేమీ లేని అజింక్యా రహానేకు ఆ బాధ్యతలు అప్పగించింది. మరి అజింక్యా.. అయ్యర్‌ను మరిపిస్తాడా అన్నది చూడాలి.

**జైత్రయాత్ర కొనసాగాలంటే..**

శ్రేయస్‌ను కాదనుకున్న కేకేఆర్ యాజమాన్యం.. వేలంలో మధ్యప్రదేశ్ ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్‌ను రూ. 23.75 కోట్ల భారీ ధరతో దక్కించుకోవడంతో అతడికే సారథ్య పగ్గాలు అప్పజెప్పుతారని అంతా భావించారు. కానీ టీమ్ మేనేజ్‌మెంట్ అనూహ్యంగా రహానేను ఆ స్థానంలో నియమించి వెంకటేశ్‌ను అతడి డిప్యూటీగా ఎంపిక చేసింది. ఈ ద్వయం కేకేఆర్ జైత్రయాత్రను ఏ మేరకు ముందుకు తీసుకెళు ్తుందనేది ఆసక్తికరం. ఐపీఎల్‌లో చాలాకాలంగా ఆడుతున్నప్పటికీ రహానే.. రంజీలు, ఇతర దేశవాళీ టోర్నీల మాదిరిగా ఈ లీగ్‌లో తనదైన ముద్రను వేయలేకపోయాడు. కానీ గతేడాది ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో టోర్నీ టాప్ స్కోరర్ (469)గా నిలిచాడు. అతడి బ్యాటింగ్ సగటు కూడా 164.56తో మెరుగ్గానే ఉంది. గత రెండు ఐపీఎల్ సీజన్లలోనూ అతడు మెరుపులు మెరిపించాడు. బ్యాట్‌తో పాటు మైదానంలో సారథిగానూ తన వ్యూహాలతో రహానే సక్సెస్ అయితే ఆ జట్టుకు తిరుగుండదు. 2021 నుంచి కోల్‌కతాకు ఆడుతూ గత సీజన్‌లో 46 సగటుతో 370 పరుగులు చేసిన వెంకటేశ్ మిడిలార్డర్‌లో అత్యంత కీలకం. తనదైన రోజున అతడి విధ్వంసం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుంది. మిడిలార్డర్‌తో పాటు లోయరార్డర్‌లో దుర్భేధ్యమైన లైనప్ కేకేఆర్ సొంతం. సిక్సర్ల రింకూ సింగ్, హార్డ్ హిట్టర్ ఆండ్రీ రస్సెల్, బంతిని నేలమీద కంటే గాల్లోనే ఎక్కువ ఉంచే మన్‌దీప్ సింగ్ వంటి నాణ్యమైన ఫినిషర్లు కోల్‌కతాకు ఉన్నారు. ఇక భారత చాంపియన్స్ ట్రోఫీలో కీలకపాత్ర పోషించిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి నైట్‌రైడర్స్‌కు వెలకట్టలేని ఆస్తి. రెండో ఇన్నింగ్స్‌లో స్పిన్‌కు సహకరించే ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై అతడు అత్యంత ప్రమాదకారి. నరైన్‌కు అండగా వరుణ్ మ్యాజిక్ చేస్తే ప్రత్యర్థులకు చుక్కలే.

**పేస్ విభాగం బలహీనం..**

బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా కనిపిస్తున్నా.. నిరుటి సీజన్‌లో ఓపెనర్‌గా ప్రమోట్ అయి సంచలనాలు సృష్టించిన విండీస్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ కొంతకాలంగా ఫామ్‌లేమితో తంటాలు పడుతున్నాడు. కొద్దిరోజుల క్రితం ముగిసిన ఇంటర్నేషనల్ లీగ్ టీ20లో అతడు బ్యాట్‌తో పాటు బంతితోనూ విఫలమయ్యాడు. ఫిల్ సాల్ట్‌ను వదులుకోవడం కేకేఆర్‌కు ఎదురుదెబ్బ. సాల్ట్ లేకపోవడంతో నరైన్‌కు ఓపెనింగ్‌గా గుర్బాజ్, డికాక్‌లో ఎవరు ఆడతారనేది చూడాలి. అన్నింటికీ మించి నిఖార్సైన పేసర్ లేకపోవడం ఆ జట్టుకు భారీ లోటు. స్టార్క్‌ను వేలానికి వదిలేసిన కోల్‌కతా.. దక్షిణాఫ్రికా పేసర్ ఆన్రిచ్ నోకియాను దక్కించుకున్నా తరుచూ గాయాల బారిన పడే అతడి ఫిట్‌నెస్‌పై అనుమానాలున్నాయి. దీంతో ఆ జట్టు పేస్ భారం అంతగా అనుభవం లేని హర్షిత్ రాణాపై పడనుంది. ఆసీస్ సీమర్ స్పెన్సర్ జాన్సన్ రూపంలో ఓ పేసర్ ఉన్నప్పటికీ అతడికి తుది జట్టులో చోటు దక్కుతుందా? అన్నది అనుమానమే.

**గంభీర్ లేకుండా సాధిస్తారా?**

ఐపీఎల్‌లో తొలిసారి 2012లో టైటిల్ గెలిచిన కోల్‌కతా.. 2014లో రెండోసారి విజేతగా నిలిచింది. ఈ రెండుసార్లూ ఆ జట్టుకు గౌతం గంభీరే సారథి.



## షఫాలీ ‘హ్యాట్రిక్’

**క్వార్టర్ ఫైనల్లో హరియాణా**

**మహిళల అండర్%-%23 వన్డే ట్రోఫీ**

గువాహటి: డాషింగ్ బ్యాటర్ షఫాలీ వర్మ జాతీయ టోర్నీలో బంతితో మెరిసింది. మహిళల అండర్%-%23 వన్డే ట్రోఫీలో ‘హ్యాట్రిక్’ వికెట్లతో అదరగొట్టింది. దీంతో హరియాణా క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. మంగళవారం జరిగిన ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో హరియాణా జట్టు 6 వికెట్ల తేడాతో కర్ణాటకపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన కర్ణాటక జట్టు 49.3 ఓవర్లలో 217 పరుగుల వద్ద ఆలౌటైంది. ఇన్నింగ్స్ 44వ ఓవర్ వేసిన షఫాలీ వర్మ (3/20) ఐదో బంతికి సలోని (50 బంతుల్లో 30బీ 4 ఫోర్లు), ఆరో బంతికి సౌమ్య వర్మ (0)లను అవుట్ చేసింది. మళ్లీ 46వ ఓవర్ వేసిన ఆమె తొలి బంతికే నమిత డిసౌజా (1)ను బౌల్డ్ చేయడంతో ‘హ్యాట్రిక్’ పూర్తయ్యింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన హరియాణా 42 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసి గెలిచింది. ఓపెనింగ్ చేసిన షఫాలీ (18) తక్కువ స్కోరుకే పరిమితం కాగా, సోనియా (79 బంతుల్లో 66బీ 8 ఫోర్లు), తనీషా (77 బంతుల్లో 77 నాటౌట్‌బీ 10 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీలతో రాణించారు. ఇటీవలే ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో షఫాలీ ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున విశేషంగా రాణించింది. అయితే ఫైనల్లో ఢిల్లీ మళ్లీ ఓడి వరుసగా మూడోసారి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. ముంబై ఇండియన్స్ రెండో డబ్ల్యూపీఎల్ టైటిల్‌ను సాధించింది. ఈ సీజన్ లీగ్ టాప్ స్కోరర్లలో ఆమె 304 పరుగులతో నాలుగో స్థానంలో నిలిచింది. ఈమె కంటే ముందు వరుసలో నాట్ సివర్ (523), ఎలీస్ పెరి (372), హేలీ మాథ్యూస్ (307) ఉన్నారు. భారత బ్యాటర్లలో షఫాలీనే టాప్ స్కోరర్! గతేడాది టి20 ప్రపంచకప్ అనంతరం జట్టులో స్థానం కోల్పోయిన ఆమె తిరిగి జాతీయ జట్టులోకి వచ్చేందుకు పట్టుదలగా రాణిస్తోంది.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.